ప్రజాశక్తి

ఆదివారం 28 ఏప్రిల్ 2024 | 8 పేజీలు



తిరుపతి

చిత్తూరు

తిరుపతిలో 'కాషాయ' ర్యాలీలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రం. ప్రపంచ వ్యాప్తంగానే దీనికొక ప్రత్యేకత ఉంది. ఇప్పుడు కాషాయ పార్టీ కన్ను దీనిపై పడింది. గతంలో అయోధ్య, మదుర వంటి ప్రాంతాల్లో విద్వేషాలు రగిల్చిన వారి చూపు తిరుపతి వైపు మళ్లినట్టుంది. ఎన్నికల సమయంలో దేవుని పేరుతో రాజకీయాలు చేస్తోంది. మతం మాటున ప్రచారం చేయడం కొసమెరుపు. గతంలో ఎపుడూ లేని విధంగా తిరుపతిలో కాషాయి లీలలు కొత్తపుంతలు తొక్కుతోంది. హనుమాన్ జయంతిని రాజకీయంగా వాడేశారు. సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్ల ఘట్టం జరుగుతుండగానే తిరుపతిలో కాషాయి జెండాల రెపరెపల మధ్య నిర్వహించిన భారీ ప్రదర్శనలో 'జైశ్రీరామ్' నినాదాలతో హోరెత్తించారు. పైగా 'గడప లోపలే కులం...గడప దాటితే మతం' అనే అనే

ప్రజా'దృష్టి'

'జై హనుమాన్' ర్యాలీ ఫైల్‌ఫొటో

నినాదంతో 'కాషాయి ప్రభంజనం సృష్టిద్దాం' అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, మైకల ద్వారా ప్రచారాలు నిర్వహించడం, అందుకు అధికారులు అనుమతులు ఇవ్వడమే గాకుండా, భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం గమనార్హం.

ఎన్నికల వాతావరణం. ఓ పక్క రాజకీయ ప్రత్యర్థుల ఎత్తులకు పై ఎత్తులు, వాడ వాడల ప్రచారాలు, ప్రలోభాలకు తెరదీస్తూనే ఉన్నాయి. బూర్జువా రాజకీయ పార్టీలు ఇది చాలదన్నట్లు దేవుడిని సైతం రాజకీయాల్లోకి లాగుతున్నారు. 'కమల' కూటమి ఇందుకు నడుం బిగించడం కొసమెరుపు. ఎన్నికల సమయంలో కోడ్‌కు లోబడి, నిబంధనలను అనుసరిస్తూ, నిర్ణీత వ్యయంతోటే ప్రచారాలు చేయాల్సి ఉంది. దీంతో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కొత్త ఆలోచనకు తెరలేపింది. హనుమాన్ జయంతిని రాజకీయంగా ఉపయోగించుకోవాలని పథకం వేసింది. ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతిలో ఎపుడూ లేని విధంగా

2లో

బానిస బతుకులు వద్దు

'నా ఓటు' నేను 'అమ్ముకోను'

'ఆలోచించి ఓటేయండి' అంటూ ఓటర్లకు అవగాహన

ఓటు విలువ తెలుపుతూ సోషల్ మీడియాలో ప్రచారం

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్

'బానిస బతుకులు వద్దు... మన బిడ్డల భవిష్యత్ ముద్దు.., ఆలోచించి ఓటు వేసుకో.. నీ తలరాత నువ్వే రాసుకో.., ఓటు అనే ఆయుధంతో సమ సమాజాన్ని నిర్మించుకో.. , మనం వేసే ఓటు ఐదేళ్లు అన్నం పెట్టేలా ఉండాలి, ఒక రోజు బిర్యానీ పెట్టేలా కాదు..' అంటూ 'ఓటుకు నోటు'పై సంఖ్యా వివరాలతో సోషల్ మీడియాలో అభ్యుదయవాదులు ప్రచారం చేస్తున్నారు. బూర్జువా పార్టీలు ఇచ్చే ఓటుకు నోటు విలువ 'రోజుకు ఎంతో' లెక్కలు వేసి మరీ అవగాహన కల్పిస్తున్నారు. ఒక సంవత్సరానికి 365 రోజులు, ఐదేళ్లకు 1825 రోజులుగా లెక్కలు వేస్తే బూర్జువా అభ్యర్థులు ఇచ్చే నోటు ఎంత 'చీపో' చెప్పకనే చెబుతున్నారు.

అభ్యర్థుల నోటు	రోజుకు విలువ
రూ.500	రూ.0.27 పైసలు
రూ.1000	రూ.0.56 పైసలు
రూ.1500	రూ.0.82 పైసలు
రూ.2000	రూ.1.10 పైసలు
రూ.2500	రూ.1.37 పైసలు
రూ.3000	రూ.1.65 పైసలు
రూ.4000	రూ.2.20 పైసలు
రూ.5000	రూ.2.74 పైసలు

సోషల్ మీడియా ప్రచారం నిజమే కదా.. వోటు కోసం నోటు తీసుకుంటే ఐదేళ్ల పాటు అభ్యర్థులను ప్రశ్నించే అవకాశాన్ని మనం కోల్పోయినట్లే..

మోడీ మళ్లీ వస్తే రాజ్యాంగం ఉండదు : చింతామోహన్

ప్రజాశక్తి - సత్యవేడు

మరోసారి మోడీ ప్రభుత్వం కేంద్రంలో వస్తే రాజ్యాంగం ఉండదని కేంద్ర మాజీ మంత్రి, తిరుపతి ఎంపి అభ్యర్థి చింతామోహన్ అన్నారు. సత్యవేడు కాంగ్రెస్ అభ్యర్థి బాలగురవం బాబును ఆశీర్వదించాలన్నారు. సత్యవేడు టవర్‌క్లాక్ వద్ద చింతామోహన్ మాట్లాడుతూ ప్రపంచంలోనే మన దేశం గొప్ప ప్రజాస్వామ్య దేశమని, గత పదేళ్లుగా మోడీ పాలనలో ప్రజాస్వామం కనిపించకుండా పోయి ధనికులకు, పెట్టుబడిదారులకు సహాయ పడుతోందన్నారు. మోడీ పెట్టుబడిదారులకు ప్రధానిగా ఉన్నారని, పేదలకు కాదన్నారు. అవినీతి ధనాన్ని విచ్చలవిడిగా ఖర్చు చేసి, మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నాడని, దీన్ని ప్రజలు గమనిస్తున్నారని, కచ్చితంగా తిప్పి కొడతారన్నారు. పత్రికా స్వేచ్ఛ హరించుకుపోయిందన్నారు. జర్నలిజాన్ని పెట్టుబడిదారులు సమాధి చేస్తున్నారన్నారు. భారతదేశాన్ని బిజెపి సర్వనాశనం చేసిందని, ఎవరికీ స్వేచ్ఛ లేదన్నారు. ప్రశ్నించిన వారు జైల్లో ఉంటున్నారని, కేజ్రీవాల్, కెసిఆర్ కూతురు పరిస్థితి గమనిస్తే



చింతామోహన్ ఎన్నికల ప్రచారం

అర్థమవుతుందన్నారు. ఎలక్షన్ల ముందే వారిని అరెస్టు చేయడమనేది రాజకీయ కక్షసాధింపు చర్యన్నారు. రాష్ట్రంలో టిడిపి, వైసిపిలకు ఓటేస్తే బిజెపికి ఓటేసినట్లేనన్నారు. బిజెపి ప్రభుత్వం ఏర్పడితే రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, ఎస్సీ, ఎస్టీ, ఒబిసి మైనార్టీ రిజర్వేషన్లు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లదొరై, దాము, రఘు పాల్గొన్నారు.

లక్ష్మీప్రియకు కలెక్టర్ అభినందనలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రాష్ట్ర విద్యాశాఖ ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో తిరుపతి జిల్లా టాపర్‌గా నిలిచిన పట్టణంలోని సరస్వతి భాయి మున్సిపల్ పాఠశాల విద్యార్థిని లక్ష్మీప్రియను శనివారం కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అభినందించారు. పదో తరగతి ఫలితాల్లో లక్ష్మీప్రియ 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించింది. ఈ క్రమంలో విద్యార్థిని లక్ష్మీ ప్రియనుకలెక్టర్ తన చాంబర్లో ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సత్కరించారు. 596 మార్కులతో జిల్లా టాపర్ గానే కాకుండా, రాష్ట్రస్థాయిలో తిరుపతి జిల్లా ఖ్యాతిని లక్ష్మీ ప్రియా చాటి చెప్పిందంటూ కలెక్టర్ కొనియాడారు. జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మిట్టగాంధీపురంలో భూ వివాదం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

మంగళం పరిధిలోని న్యూ మంగళం పంచాయతీలోని మిట్టగాంధీపురం వద్ద భూ వివాదం చోటుచేసుకుంది. ఈ వివాదం మాటలతో మొదలై ఘర్షణకు దారి తీసింది. ఈ వర్షంలో మిట్టగాంధీపురానికి చెందిన 15 మంది గ్రామస్తులు గాయపడి తిరుపతి రూయా ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్లారు. గ్రామస్తులు అశోక్, చంద్రబాబు సమాచారం మేరకు... 1981లో మిట్టగాంధీపురం గ్రామ పరిధిలోని మంగళం గ్రామ లెక్క దాఖలా సర్వే నంబర్ 78లోని 2బి1, 2బి4లో గల కాలువపోరంబోకు, అనాదీనం భూమి ఎకరా స్థలం ఉంది. గ్రామస్తుల విన్నపం మేరకు ఈ భూమిని గ్రామస్తులే అనుభవించుకొనేల అప్పటి అధికారులు పట్టాలను మంజూరు చేశారు. ఇన్నాళ్ళుగా ఈ భూమి ఖాళీగానే ఉంది. దీన్ని గమనించిన కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. శనివారం సదరు భూమిని పట్టాలు కలిగి ఉన్నామని సామాజిక మీడియా వ్యక్తిగా చెప్పబడే హేమాద్రి అనే వ్యక్తి, మంగళం అంబేద్కర్ కాలనీకి చెందిన నిర్మల, ఆమె తమ్ముడు శీను మరి కొంతమంది కలిసి జెసిబితో భూమిని చదును చేయడానికి ప్రయత్నం చేశారన్నారు. దీనిని గమనించిన గ్రామస్తులం అందరం కలిసి వారి ప్రయత్నాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయగా వారు భౌతిక దాడులకు తెగబడి గ్రామస్తుల్లో 15 మందిని గాయపరచారన్నారు. ప్రథమ చికిత్స నిమిత్తం తిరుపతి రుయా హాస్పిటల్ కు వచ్చామన్నారు. ఈ ఘటనపై పోలీసు వారికి ఫిర్యాదు చేస్తున్నామన్నారు.

రుయా వద్ద బాధితులు

బాలయ్యకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గూడూరుకు విచ్చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నాయకులు రెండవ పట్టణంలోని కోర్టు సెంటర్లో భారీ గజమాలతో ఘనస్వాగతం పలికారు. వెయ్యి బైక్ లతో కోర్టు సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించారు. జీఎస్. రాయులు సెంటర్, వివేకానందరోడ్డు, రైల్వే స్టేషన్ మీదుగా బైక్ ర్యాలీ టవర్ క్లాక్ సెంటర్ కు చేరుకుంది. బాలకృష్ణ, ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ రోడ్ షో నిర్వహించారు. గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభ జరిగింది.

భార్గవికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి -వెదురుకుప్పం

మండలంలోని బుట్టి రెడ్డి కిందికి గ్రామానికి చెందిన భార్గవి పదో తరగతి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు 592 సాధించింది. మండలంలోనే ఎక్కువ మార్కులు



సాధించిన విద్యార్థినిగా నిలిచింది. ఈ విద్యార్థిని ప్రోత్సహించాలని శనివారం వైఎస్ఆర్సీపీ రాష్ట్ర సీక్రెటరీ పేట ధనంజయలు రెడ్డి ఆ గ్రామానికి వెళ్లి ఆ విద్యార్థిని తల్లిదండ్రులను సన్మానించి సత్కరించారు. బాలికను మార్గదర్శకంగా తీసుకోవాలని కోరారు.

(మొదటి పేజీ తరువాయి)

తిరుపతిలో 'కాషాయ' ర్యాలీలు

హనుమాన్ జయంతి రోజు తిరుపతి నగరం మొత్తం భారీ ర్యాలీ నిర్వహించింది. అనుబంధ సంఘాలైన ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్‌ను ముందు పీఠిన పెట్టింది. అనుకున్నదే తడవుగా దానికి మిత్ర పక్షమైన టిడిపి, జనసేన తలా ఓ చేయి వేశాయి. 'కమలం' పార్టీకి తొత్తుగా ఉన్న అధికార పార్టీ తన అధికార మద్దతును అందజేసింది. ఇంకేముంది. భారీ స్థాయిలో వాహనాలు, ఛత్రపతి శివాజీ చిత్రపటాన్ని సిద్ధం చేసి, పుష్పవర్షం కురిపిస్తూ, బాణాసంచా కాల్చుతూ, డిజె పాటలతో నగరంలో ర్యాలీని హోరెత్తించారు. ఎన్నికల వేళ నిర్వహించిన ప్రదర్శన చర్చకు ఆస్కారం కల్పించింది. హనుమాన్ జయంతి ప్రతి ఏడాదీ వస్తుంటుంది. హనుమ జయంతి రోజు ఏనాడూ ఇలాంటి భారీ స్థాయిలో ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించిన దాఖలాలు తిరుపతి చరిత్రలో లేదు. బిజెపి, దాని అనుబంధ సంఘాలు ఈ తరహా కార్యక్రమాలు నిర్వహించిన దాఖలాలు లేవు. అందుకు కారణం లేకపోలేదు. రాష్ట్రంలో ప్రస్తుతం జరగనున్న సాధారణ ఎన్నికల్లో బిజెపి, టిడిపి, జనసేన పార్టీలు జతకట్టాయి. తిరుపతి పార్లమెంట్ (లోకసభ) సీటును టిడిపి కూటమి బిజెపికి కేటాయించింది. ఎంపి అభ్యర్థిగా అధికార వైసిపి నుంచి వలసొచ్చిన వరప్రసాద్‌ను బరిలోకి దింపింది. తిరుపతి ఎంఎల్ఏ అభ్యర్థిగా కూటమి నుంచి ఆరణి శ్రీనివాసులు రంగంలో దిగారు. వీరిద్దరు ఆయా పార్టీల బిఫాంలతో నామినేషన్లు వేశారు. వాడ వాడల విస్తృత ప్రచారం చేస్తున్నారు. వారిరువురి గెలుపుకు భారీ స్థాయిలో ప్రదర్శన చేయాలని, అందుకు ఎన్నికల నిబంధనలు, కోడ్ ఉల్లంఘనలు ఉండకూడదని తలిచి, ఇలాంటి ప్రదర్శనకు తెరలేపారు.

వాస్తవానికి రంజాన్, గుడ్‌ఫ్రైడే, శ్రీరామనవమి పండగలు ఎన్నికల కోడ్ అమల్లో ఉండగానే వచ్చాయి. అటు ముస్లింలకు అతిముఖ్యమైన రంజాన్, క్రిస్టియన్లు క్రిస్‌మస్ తర్వాత జరుపుకునే అతి పెద్దపండగ గుడ్‌ఫ్రైడే, హిందువులు ఆరాధించే శ్రీరాముడి ఉత్సవాలు జరిగాయి. అయితే నామమాత్రంగానే జరిగాయి. ఎక్కడ అడంబరాలు, ఆర్భాటాలూ లేవు. దక్షణాదిలో అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటి, రాయలసీమలోనే అదిపెద్ద పండగ, తిరుపతికి ప్రత్యేకతను తెచ్చేది తాళ్లపాక గంగమ్మ జాతర. ప్రతి ఏడాదీ క్రమం తప్పకుండా మే రెండో వారంలో జరుపుకోవడం ఆనవాయితీ. ఎన్ని ఇబ్బందులు ఉన్నా, ఆఖరికి కరోనా వంటి కాలంలో కూడా అదే సమయానికి ఆలయ గర్భగుడికే ఉత్సవాలను పరిమితి చేసి మరీ నిర్వహించారు. తిరుపతి చరిత్రలో గంగజాతరను వాయిదా వేసిన దాఖలాలు లేవు. అలాంటి జాతరకి బందోబస్తు కల్పించలేము, తగినంత సిబ్బంది లేరని వాయిదా వేసిన జిల్లా ఎన్నికల అధికారులు. ఇలాంటి భారీ ప్రదర్శనలకు మాత్రం అనుమతులు ఎలా ఇచ్చారో అర్థంకాని పరిస్థితి. 50 మీటర్ల పరిధిలో గంగమ్మ ఆలయ ప్రాంగణంలో అమ్మవారి విశ్వరూపంతో ముగిసే ఘట్టానికి బందోబస్తు ఇవ్వలేమని చెప్పిన అధికారులు, 13 కిలోమీటర్ల మేర తిరుపతి నగరం మొత్తం భారీ వాహన ర్యాలీని నిర్వహించేందుకు మాత్రం పటిష్ఠ బందోబస్తు ఎలా కల్పించింది అని ప్రజలే ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా రాజకీయాలకు దేవున్ని వాడుకోవడం సరైనది కాదని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు.

'అవాస్తవాలను ప్రచారం చేయొద్దు'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

వాస్తవాలను ప్రజల మదిలో అవాస్తవాలుగా చిత్రీకరించాలని ప్రయత్నాలు చేసే నైజం ఉన్నవారు తెలుగుదేశం పార్టీకి చెందిన వారని వైసీపీ తిరుపతి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆరే అజయ్ కుమార్ ఆరోపించారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు 610 హామీలు ఇచ్చారని, అందులో ఎన్ని నెరవేర్చారో తిరుపతి పార్లమెంట్ డివిజన్ అధ్యక్షులు, జనసేన పార్టీ అధ్యక్షులు ప్రజలకు వివరించాలన్నారు. సీఎం జగన్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, అప్పట్లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చంద్రబాబు ప్రతిరోజూ అప్పుచేసి ప్రభుత్వాన్ని నడిపారని విమర్శలు చేశారని, కూటమిగా ఏర్పడితే ఇటువంటి విమర్శలు వారికి కనపడవా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ తన నామినేషన్ లో తన భార్య పేరు, పిల్లలు, ఆస్తుల వివరాలను ఎందుకు చూపలేదని జనసేన పార్టీ నాయకులను ప్రశ్నించారు.

ఈ విలేకరుల సమావేశంలో ధీరజ్, కార్తీక్, వంశి, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమ బోర్డు నిధులు పక్కదారి పట్టనీయం

సిపిఐ అభ్యర్థి పి.మురళి ప్రచారం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

భవన నిర్మాణ కార్మికులతో పి.మురళి

తిరుపతిలో అసంఘటిత రంగంలో ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులు 30 వేలకు పైగా దుర్భర జీవితం గడుపుతున్నారని, వారిని అన్ని విధాల ఆదుకునేందుకు తనను గెలిపిస్తే అసెంబ్లీలో, బయట పోరాడతామని సిపిఐ అభ్యర్థి పి.మురళి పేర్కొన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుపతి ఎంఆర్ పల్లె వద్ద భవన నిర్మాణ కార్మికుల నుద్దేశించి మురళి ప్రసంగిస్తూ కంకి–కొడవలికి ఓటేయాలని అర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన కార్మిక సంక్షేమ బోర్డు నిధులు 2వేల కోట్ల కు పైగా పక్కదారి పట్టాయని, ఫలితంగా కార్మికుల సంక్షేమం అగమ్య గోచరంగా మారిందన్నారు. తనను గెలిపిస్తే బోర్డు నిధులు పక్కదారి పట్టకుండా పటిష్ఠ చట్టం తీసుకొస్తామని తెలిపారు. ఇసుక అందుబాటులో ఉండేలా, కార్మికులకు నిత్యం ఉపాధి కల్పించేందుకు పోరాడతాం అన్నారు. నగరంలో నాలుగు ప్రాంతాలో కార్మికులకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేసి అవసరమైన సదుపాయాలు కోసం కృషిచేస్తామన్నారు. ఎం ఆర్ పల్లె లో ప్రధాన వీధులలో పారిశుధ్యం, మరుగు కాల్వలు సక్రమంగా లేక స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని, కార్పొరేషన్ నిధులు సక్రమంగా కేటాయించి దుర్వినియోగం కాకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో నీటి సరఫరా పెంచేందుకు, తెలుగు గంగతో పాటు, బాలాజీ రిజర్వాయర్ నిర్మాణం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు శాలువతో సత్కరించే, పూలమాలతో మురళిని ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ .రామానాయుడు, రాష్ట్ర సమితి సభ్యులు టి. జనార్ధన్, సి. పెంచలయ్య, విశ్వనాథ్, సిపిఎం నాయకులు లక్ష్మి పాల్గొన్నారు.

మంగళంలో టిడిపి వినూత్న ప్రచారం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

మంగళం పరిధిలోని గ్రామపంచాయతీలలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టిడిపి వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి మధు పగడాల యుని సైకిల్ తో పార్టీ అజెండాను ప్రజలకు ఇన్నోవేటివ్ క్యాంపైనింగ్ చేస్తున్నారు. ఈ బృందం పిఠాపురం నుండి రాజోలు, మదనపల్లి, చిత్తూరు, తిరుపతి నియోజకవర్గాల పరిధిలో ప్రజల నివాస ప్రాంతాల్లో యుని సైకిళ్లతో ప్రచారం చేస్తున్నామని బంద నిర్వాహకుడు మురళీ తెలిపారు. భారతదేశంలో మొట్టమొదటిసారి ఇటువంటి వినూత్న ప్రచారాన్ని టిడిపి తీసుకువచ్చిందన్నారు. ఒక్కో యుని సైకిల్ మోడల్ ను బట్టి ధరలు ఉంటాయని, ప్రస్తుతం ప్రచారంలో వినియోగిస్తున్న యుని సైకిల్ మూడున్నర లక్షల రూపాయలుగా ఉందన్నారు. ఇవి నాలుగు గంటలు చార్జింగ్ చేస్తే 40 నుంచి 45 కిలోమీటర్లు నడుస్తాయన్నారు.

విదేశీ విద్యతో యువతకు ఉజ్వల భవిత

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

యువతకు విదేశీ విద్య ఉజ్వల భవిష్యత్తునిస్తుందని పలువురు వక్తలు తెలిపారు. విదేశీయ విద్యను ప్రోత్సహిస్తూ ఇండో క్యాన్ ఆధ్వర్యంలో శనివారం ఓ ప్రైవేట్ హొటల్లో యువతకు వారి తల్లిదండ్రులకు ఉచిత అవగాహన సదస్సు నిర్వహించారు. వక్తులుగా సైకాలజిస్ట్ వనజ, అట్లాంటిస్ వరల్డ్ స్కూల్ డైరెక్టర్ కేఆర్ అనురాధ గోపాల్, హైకోర్టు న్యాయవాది గోపాల్ హాజరై మాట్లాడారు. నేటి ఆధునిక సమాజంలో యువత విదేశీ విద్యను అభ్యసించడానికి ఎంతో ఉత్సాహం చూపుతున్నారన్నారు. అలాంటి విద్యార్థుల నమ్మకాన్ని నిజం చేసే దిశగా కన్సల్టెన్సీ ఇండో ఖాన్ కషి చేస్తుందన్నారు. నేటి యువత తమలక్ష్య సాధనకు సరైన మార్గాన్ని, సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రధానమన్నారు. విదేశీ విద్యతో తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్ష కలిగిన యువతకు తగు సూచనలు చేశారు. ప్రవాస భారతీయులు డాక్టర్ ముక్కు తులసి కుమార్ మాట్లాడుతూ విదేశాలలో చదవాలన్న కోరిక ఉన్న ప్రతి ఒక్కరూ సరైనటువంటి కన్సల్టెన్సీని ఎంచుకోవడం ద్వారా సహకారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండో క్యాన్ సంస్థ సీఈవో జేమ్స్ కొరియా కోస్, జిహెచ్ సంస్థ హారిక, జ్ఞానేశ్వర్, పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వరప్రసాద్ రావును అనర్హుడుగా ప్రకటించాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

కూటమి పార్టీల తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి వరప్రసాద్ రావును కేంద్ర ఎన్నికల సంఘం అనర్హుడిగా ప్రకటించాలని తిరుపతి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు యార్లపల్లి గోపి డిమాండ్ చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. పార్లమెంటు అభ్యర్థిగా 70 లక్షల వరకు ఖర్చు చేయాలనే నిబంధనలు ఎన్నికల నియమావళిలో ఉన్నాయని, ఇప్పటికే ఆయన పెయిడ్ ఆర్టికల్స్, పత్రికా ప్రకటన ద్వారా 60 లక్షలకుపైగా ఖర్చు చేశారని, ఇందుకు సంబంధించిన ఆధారాలతో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నామన్నారు. గతంలో ఎంపీగా పనిచేసిన వరప్రసాద్ రావు తిరుపతి పార్లమెంటు నియోజకవర్గానికి ఏ నిధులు తీసుకొచ్చి ఎంత మాత్రం అభివద్ధి చేశారో ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో షేక్ జావిద్, వెంకటేష్ గౌడ్, నరేష్, చంద్ర, భాస్కర్ పాల్గొన్నారు.

'బిజెపి ఎంపి అభ్యర్థి వరప్రసాద్‌కు 'కుల'గండం'

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి మాజీ ఎంపీ, గూడూరు సిట్టింగ్ ఎమ్మెల్యే, ప్రస్తుత తిరుపతి కూటమి బిజెపి ఎంపీ అభ్యర్థి వెలుగు పల్లి వరప్రసాద్ కు కుల గండం ఏర్పడింది. వాస్తవంగా అసలు వరప్రసాద్ ఎస్సీ కులానికి చెందినవాడు కాదని, క్రిస్టియన్ బిసి సి కులానికి చెందినవాడని ఏపీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకుడు మురళీకష్ణ ఆరోపించారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఫేక్ సర్టిఫికెట్లతో 2014లోనూ తిరుపతి ఎంపి అభ్యర్థిగా, 2019 ఎన్నికల్లో గూడూరు ఎంఎల్ఎ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశాడన్నారు. అప్పట్లోనే రిటైర్డ్ డిఎస్‌పి కారుమంచి జయరామ్ వరప్రసాద్‌పై మైకోర్టులో పిటిషన్ వేశాడని గుర్తు చేశారు. వరప్రసాద్ తండ్రి చర్చి ఫాదర్ అని, తల్లిదండ్రులు ఇద్దరినీ క్రిష్టియన్ మత ప్రకారం సమాధులు చేశారన్నారు. ఇంటర్ చదువుతున్న రోజుల్లోనే అతను హిందువు కాదని, క్రిష్టియన్ అని నిర్ధారించారని తెలిపారు. అతని నామినేషన్‌ను తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు, ఎస్‌పి కృష్ణకాంత్ పటేల్‌కు వినతిపత్రం సమర్పించారు.

పులివర్తి నాని ప్రమాణం చేయాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఈనెల 25న తిరుపతి ఆర్డిఓ కార్యాలయం వద్ద నామినేషన్ ఘట్టంలో జరిగిన ఘర్షణకు తెలుగుదేశం పార్టీ జెండాను తొక్కారని ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి పులివర్తి నాని అవాస్తవాలను మీడియాకు వివరించారని, నా బిడ్డ ఎక్కడ తెలుగుదేశం పార్టీకి చెందిన జెండాను తొక్క లేదని దీనిపై కాణిపాకంలో ప్రమాణానికి పులివర్తి నాని రావాలని తొండవాడ సింగిల్ విండో చైర్మన్ చంద్రమౌళి రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఆపద సమయాల్లో అండగా ఉన్న వ్యక్తి అని, ఆయన అభ్యర్థిత్వాన్ని కోరుకున్నారు కాబట్టే 2019 ఎన్నికల్లో 43 వేల ఓట్ల మెజారిటీతో ప్రజలు గెలిపించారన్నారు. ఈసారి జరగబోయే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి 50వేల పైచిలుకు మెజారిటీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. అవకాశవాద రాజకీయాలు చేయడం ఇకనైనా పులివర్తి నాని మానుకోవాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో నికిలేష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మురళి, కుమార ఆచారి తదితరులు పాల్గొన్నారు.

పలు పోలింగ్ బూత్‌లు, చెక్ పోస్టుల తనిఖీ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: సార్వత్రిక ఎన్నికలు - 2024 నేపథ్యంలో తిరుపతిలోని పలు పోలింగ్ బూత్ లను, చెక్ పోస్టులను 23- పార్లమెంటరీ నియోజకవర్గం 167 - తిరుపతి, 168 - శ్రీకాళహస్తి, 169- సత్యవేడు (ఎస్.సి) అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్ తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. శనివారం తిరుపతి పరిధిలోని ఎస్.వి. పాలిటెక్నిక్ కళాశాల, ఎస్వీ క్యాంపస్ స్కూల్, సత్యనారాయణ పురం కొర్లగుంట, తిరుమల పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. తిరుపతి పరిధిలోని నారాయణాద్రి హాస్పిటల్ , విద్యా నగర్, తిమ్మి నాయుడు పాలెం వద్ద ఉన్న చెక్ పోస్టులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పోలింగ్ స్టేషన్ల, తనిఖీ కేంద్రాల అధికారులు ఉన్నారు.

చంద్రగిరిలో రాజీనామాలు సమర్పిస్తున్న వాలంటీర్లు

స్వార్థ రాజకీయాలకు వలంటీర్లు బలి!

చంద్రగిరిలో 1960 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి- రామచంద్రాపురం: చంద్రగిరి నియోజక వర్గంలో 118 సచివాలయాల పరిధిలో 1960 మంది వాలంటీర్ల రాజీనామాలను శనివారం ఆమోదించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తెలిపారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయాల పరిధిలో గ్రామ వాలంటీరు వ్యవస్థను ప్రవేశపెట్టి వాలంటీర్లను నియమించింది. గ్రామాలలో ప్రజలకు సంక్షేమ పథకాలు మంజూరు చేయడం, అందించడంలో వాలంటీర్ల సేవలు ప్రజలకు చక్కగా ఉపయోగపడ్డాయి. కానీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ వాలంటీరుపై ఆంక్షలు విధించడంతో వైసిపి నాయకులలో భయం పుట్టుకుంది. దీంతో దిక్కు తోచక వాలంటీర్లను స్వార్థ రాజకీయాలకు 'మేమే మిమ్మల్ని వాలంటీర్లుగా పెట్టాం.. మేం చెబుతున్నాం రాజీనామా చేయండి.. రెండు నెలల జీతం పదివేలు తీసుకొని వెళ్లి ఎన్నికలలో వైసిపి విజయానికి కృషి చేయండి..' అని స్థానిక నాయకులు అన్నట్లు వాలంటీర్లు బహిరంగంగా అంటున్నారు. ఐదేళ్లగా వాలంటీర్లుగా పనిచేసి ఎన్నికల సమయంలో తమ వద్ద రాజీనామాలు చేయిస్తే ఎలా? అని కొంతమంది వాలంటీర్లు నాయకులను ప్రశ్నించిన సందర్భాలు కూడా ఉన్నాయి. వాలంటీర్లుగా పనిచేసిన సర్వీసు ఉంటే వచ్చే ప్రభుత్వాలు తమ విద్యా అర్హతను బట్టి తమకు ఉద్యోగోన్నతులు కల్పిస్తారేమోనని ఆశతో ఉన్నామని మరి కొంతమంది వాలంటీర్లు నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. ' అది కుదరదు.. మీరు రాజీనామా చేసి గ్రామాలలో వైసిపి ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే అభ్యర్థి విజయానికి కృషి చేయాలని ఆదేశించారు. రాజీనామా చేసిన వాలంటీర్లకు '30 వేలు ఇస్తాం..పదివేలేనా మీరు ఇచ్చేది...దీని కోసం మేము రాజీనామా చేసి..స్వార్థ రాజకీయాలకు బలి కావాలా...?' అని వాలంటీర్లు బహిరంగంగా ఎదురు తిరిగారు. ఒక్కొక్క వాలంటీరుకు రూ. 10 వేలు లెక్కన 1960 మంది వాలంటీర్లకు సుమారు రూ. రెండు కోట్ల రూపాయలు నగదును తాయిలలుగా అందించారు. ఇంకా కొంతమంది వాలంటీర్లకు స్థానిక నాయకులు నగదు ఇవ్వకపోవడంతో ఆ వాలంటీర్లు ఎదురుచూపులు చూస్తున్నారు.

ఆటో డ్రైవర్‌పై దాష్టీకం

అప్పు చెల్లించలేదని చితకబాదిన యజమాని

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): చంద్రగిరి లో ఆటో ఓనర్ ఆటో డ్రైవర్ పైన దాష్టీకం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు.. అప్పు చెల్లించలేదని ఆటో డ్రైవర్ శరవణను ఆటో యజమాని అన్వర్ అతని స్నేహితులతో కలిసి గదిలో నిర్బంధించి చితకబాది, ఆటోతో తొక్కిండంతో శరవణ మృతి చెందాడనుకుని, అక్కడ నుంచి నిర్మానుష్య ప్రాంతంలో పడేసి గుట్టు చప్పుడు కాకుండా ఆటో ఓనర్ అన్వర్ అతని స్నేహితులు హర్ష, అబ్బు వెళ్లి పోయారు. రెండు రోజుల తర్వాత స్పృహ లోకి వచ్చిన ఆటో డ్రైవర్ శరవణ కేకలు వేయడంతో పశువుల కాపరులు గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు 108లో రుయా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి వెన్నుపూస విరిగినట్లు నిర్ధారించారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆటో డ్రైవర్ శరవణ

దీంతో శరవణ తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా అన్వర్ వేరే వారి పై ఇలాంటి చర్యలకు పాల్పడినట్లు సమాచారం. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా చక్రస్నానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ :గూడూరు పట్టణంలోని కోనేటిమిట్టలో ఉన్న కోదండ రామాంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శనివారం చక్రస్నాన కార్యక్రమం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు . సీతారాములవారికి విశేషాలు అలంకరణ ఏర్పాటు చేసి మాడవీధి ఉత్సవం నిర్వహించారు. అనంతరం లక్ష్మీసంవాదం పలు రకాల సుగంధ, ద్రవ్యాలతో స్నాపన తిరుమంజనం స్వామి వారి కోనేరులో చక్రస్నానం వైభవంగా నిర్వహించారు భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు .

నేదురుమల్లి విజయానికి సహకరించండి: వైసిపి

ప్రజాశక్తి-డక్కిలి: వెంకటగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రామ్ కుమార్ రెడ్డి విజయానికి గిరిజనులు సమిష్టిగా కృషి చేయాలని తిరుపతి జిల్లా గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తలపల మల్లికార్జున్ పేర్కొన్నారు. డక్కిలి మండలం లోని పలుగోడు, ఆల్తూరుపాడు, మోపూ రు రోడ్డు, సురాయిపాలెం గిరిజన కాలనీలలో ఆయన శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి గిరిజనులకు అందించిన సంక్షేమం గురించి వివరిస్తూ నేదురుమల్లి కుటుంబంతోనే వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గిరిజనుల పట్ల ఎంతో సానుకూలతతో ఉన్నారని, ఎమ్మెల్యేగా రాంకుమార్ రెడ్డిని, ఎంపీగా గురుమూర్తి ని గెలిపించాలని అభ్యర్థించారు.

టిడిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి - వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం పంచాయతీ లో ఎన్నికల ప్రచారం ఆ పార్టీ మండల నాయకులు శనివారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంచుతూ ఎమ్మెల్యే అభ్యర్థి థామస్, ఎంపీ అభ్యర్థి ప్రసాద్ రావును గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ తమ్ముడు నిధి, నియోజకవర్గ పరిశీలకులు రవి ప్రకాష్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ. రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అయితే రాష్ట్రంతో పాటు , ప్రజలు కూడా అభివృద్ధి వైపు పయనిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి మండల నాయకులు మోహన్ మురళి నరసింహ యాదవ్, చెంగల రాయల్ రెడ్డి, రాజశేఖర్ వర్మ, జయరామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, చంగల్ రాయులు , వెంకటాద్రి, వెంకటేష్, భాస్కర్ నాయుడు, బాబు రెడ్డి, హనుమంత్ రెడ్డి, పురుషోత్తం, రమణారెడ్డి, బి.ఎం రవి, వరప్రసాద్ పాల్గొన్నారు.

వైసిపి రాష్ట్ర కార్యదర్శి ప్రచారం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలి' అని వివరిస్తూ శనివారం గంగినాయన పల్లి పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి, ఎంపీపీ మొగసాల రెడ్డప్ప స్థానిక సర్పంచ్ రేణుక శంకర్ రెడ్డి కలసి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా వెసిపి రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి ఇప్పుడంత సంక్షేమ పథకాలు ఇలాగే అమల్లో ఉండాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలి.. గ్రామ గ్రామాల్లో అధికారులు, సచివాలయం ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు, వాలంటీరు వ్యవస్థ ఇలాగేఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా పరిష్కార దశలో చేరుకోవాలంటే వైసిపి అధికారంలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ కార్తికేయన్, వైస్ ఎంపీపీలు నారాయణ స్వామి, జై కుమార్, పంచాయతీ పరిధిలోని వైసిపి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడ్డ మహిళకు పరామర్శ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీ వినాయకపురం ఎస్టీ కాలనీకి చెందిన బాలకృష్ణ, హేమావతిలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. వీరిని నగరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ప్రమాదానికి లైన వ్యక్తికి మహిళ ఇంటి వద్దకు వెళ్లి సందర్శించి పరా మర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట టిడిపి ముఖ్య నాయకులు ఏలుమలై (అమ్ములు, పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

తగులబెట్టిన ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు

భూ సమస్యతో ఇంటిని తగల బెట్టారు..!

ప్రజాశక్తి -సదుం : నడిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని కసిరెడ్డి గారిపల్లి వద్ద వున్న వ్యవసాయ క్షేత్రంలో కాపురం వున్న భూమి యజమాని బి.ఎన్ రామకృష్ణ, భార్య బిఆర్ సుమతి వీరి కుటుంబ సభ్యులు కొన్ని సంవత్సరాల నుండి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తు న్నారు. వారం క్రితం బిఆర్ సుమ తికి ఆరోగ్యం బాగా లేనందున బెంగళూరు లో చికిత్స తీసుకుంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి లోపలకి ప్రవేశించి, పెట్రోల్ పోసి ఇంటిని తగలబెట్టారు. ఈ విషయం రైతులు ద్వారా సమాచారం తెలుసుకున్న ఇంటి యజమాని కుమార్తె కె కీర్తన శనివారం ఉదయం ఉదయం సంఘటన స్థలానికి వెళ్లి, అక్కడ పరిస్థితులు చూడగా ఇంటిలోని ఫర్నిచర్, సీసీ కెమెరాలు, 65 ఇంచీల టీవీ, డబుల్ కాట్ మంచాలు,బెడ్లు, కుర్చీలు, కుటుంబ సభ్యుల దుస్తులు మొత్తం కాలిపోయాయని ఇంటి యజమాని కుమార్తె కే. కీర్తన శనివారం సదుం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు సదుం ఎస్సై మారుతి తన సిబ్బందితో వెళ్లి, అగ్నికి ఆహుతి అయిన ఇంటిని పరిశీలించారు. సదుం ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్: గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి బంగారుపాళెం మండలంలోని గుండ్ల కట్టమంచి వద్ద చోటు చేసుకుంది. గుర్తు తెలియని వృద్ధురాలు రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ రామచంద్రారెడ్డి తెలిపారు. మృతురాలి ఆచూకీ తెలిసినవారు బంగారుపాళ్యం సిఐ నెంబర్ 9440159584ను సంప్రదించాలన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో అందరికీ లబ్ధి: టిడిపి

ప్రజాశక్తి - రామకుప్పం: టిడిపి అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని టిడిపి మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని గోరివిమాకులపల్లి, సింగసముద్రం పంచాయతీలలో ఇంటింటా ప్రచారం నిర్వహించి, పథకాలపై అవగాహన కల్పించారు. వైసీపీ ప్రభుత్వం లో గడిచిన ఐదు సంవత్సరాలలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అభివృద్ధి లేక ఇతర రాష్ట్రాలకు వలసలు పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. నిరుద్యోగులకు పరిశ్రమల స్థాపనతో ఉపాధి కల్పిస్తామన్నారు. పేదల బతుకులు మారాలంటే టిడిపి అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణ చారి, చిన్ని కృష్ణ, చలపతి, కృష్ణ నాయక్ ,సుబ్రి, రామలింగారెడ్డి ,విశ్వనాథ్ పాల్గొన్నారు.

In The Court of The Honorable Additional Senior Civil Judge, Ananthapuramu.

O.S. No. 145/2023

Between:

A.Kadirappa ...**Plaintiff**

AND

J.Narasimhulu Naidu ...**Defendent**

NOTICE TO DEFENDENT

To,

J.Narasimhulu Naidu S/o J.Obaiah, Plot No:103, 5th Left Cross, Sreenilaya Residency Apartment, Vidya Nagar Colony, Thitupathi.

పై దావాలోని ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు 09/05/2024 వ తేదిన వాయిదా వేసి యున్నారు. కావున ఆ రోజు మీరు ఉదయం 10:30 గంటలకు ఖుద్దున గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. అట్లు హాజరు కాని యెడల పై కేసు మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

సి.ఇటికె నల్లప్ప,

వకీలు, అనంతపురం. సెల్:9440169219

అప్పీలు నోటీసు

మహారాజశ్రీ గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జి వారికోర్టులో

A.S. No: 25/2023

పంట శ్రీనివాసులురెడ్డి .... అప్పిలెంట్

నీలం ప్రణయ్ కుమార్ రెడ్డి ...రెస్పాండెంట్

టు

నీలం ప్రణయ్ కుమార్‌రెడ్డి, తండ్రి వెంకురెడ్డి, పాలిచర్లవారిపాళెం గ్రామం, చిల్లకూరు మండలం, తిరుపతి జిల్లా.

మీరు క్రింది కోర్టులో పొందిన ఓ.యస్. నెంబరు 152/2020 మీద అప్పిలెంట్, అప్పీలు దాఖలు చేసినారు. సదరు అప్పీలు నోటీసు పైకోర్టు నందు 10.05.2024న వాయిదా వున్నది.కావున మీరు (రెస్పాడెంట్) ఉదయం 10:30 ని॥లకు పై కోర్టులో హాజరై మీరుగానీ, మీ తరపు వకీలు ద్వారా గానీ ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 10.05.2024

ఇట్లు

యం.విజయ రామరాజు

అడ్వకేట్, గూడూరు.

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
ఆదివారం
28 ఏప్రిల్ 2024

గ్రామాల అభివృద్ధికి టిడిపిని ఆదరించండి..: అమరనాథరెడ్డి

ప్రజాశక్తి- పెద్దపంజాణి: గ్రామాల అభివృద్ధి తన బాధ్యతని ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశలో తీసుకెళ్తానని మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని చామనేరు పంచాయితీ పరిధిలోని బండకుంట, గోనమాకులపల్లి, చామనేరులలో ఎన్.అమరనాథ రెడ్డి పర్యటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డితో పాటుగా మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు. పంచాయతీలోని అన్ని గ్రామాల ప్రజలు వారికి అపూర్వ స్వాగతం తెలియజేశారు. మాజీ ఎంపిటిసిలు వెంకటేశులు, అమరావతిలతో పాటు మూడు గ్రామాలకు చెందిన వైసిపి నేతలందరూ భారీ సంఖ్యలో మాజీ మంత్రి సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. ఈ న్నికలలో చామనేరు పంచాయతీలో అత్యధిక మెజారిటీ తప్పక తీసుకొస్తామని హామీ ఇచ్చారు. మండల అధ్యక్షులు ఆనంద్ ప్రధాన కార్యదర్శి చలపతిలతో పాటు నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు దిలీప్, శివ, నాగరాజు, చైతన్య, చందు పాల్గొన్నారు.



అమరనాథరెడ్డికి ఘనస్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు

సమస్యలకు నిలయంగా యాదమరి మండలం

టిడిపి ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే అభ్యర్థి మురళి మోహన్‌కు ప్రజల వినతులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ మోహన్ అన్నారు. శనివారం యాదగిరి మండలం దాసరాపల్లిలో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, అసెంబ్లీ అభ్యర్థి మురళీమోహన్, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సి.ఆర్ రాజన్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, యాదగిరి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే జరగబోయే మేలు గురించి ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ముందుగా దాసరాపల్లె పంచాయతీకి చేరుకున్న వీరికి ప్రజలు, పార్టీ శ్రేణులు మంగళహారలతో సాదర స్వాగతం పలికారు. ఇప్పటివరకు వైసీపీ పాలనలో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలీక తికమక పడుతున్నామని, స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ.. స్థానిక ప్రజలు.. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు విన్నవించారు. అలాగే మండలంలోని ప్రధాన సమస్యలను వారికి తెలియజేశారు.

మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఇంటర్ పూర్తి చేసిన అనేకమంది విద్యార్థినులు దూరప్రాంతాలకు వెళ్లి డిగ్రీ చదవలేక ఇబ్బందిపడుతూ ఇళ్లకే పరిమితం అవుతున్నారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరుకుందని ఏ క్షణమైన కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. పాత భవనాన్ని కూలగొట్టి కొత్త ఆసుపత్రి భవనాన్ని నిర్మించాలని కోరారు. మెజార్టీ

యాదమరి మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి ఎంపి, ఎంఎల్ఏ అభ్యర్థులు

గ్రామాల్లో మురుగు కాలువలు లేవని, సురక్షిత మంచినీటి ప్లాంట్లు కూడా లేవని సమస్య పరిష్కారానికి మార్గం చూపాలన్నారు. గ్రామీణ ప్రాంతాలకు లింకు రోడ్లు లేవని, లింక్‌రోడ్లు వేసి గ్రామీణ రవాణా వ్యవస్థకు సహకరించాలన్నారు. మండలంలోని 26 గ్రామపంచాయతీలోని 241 గ్రామాలలో వీధి దీపాలు, తాగునీటి సమస్యలు ప్రధానంగా నెలకొని ఉన్నాయన్నారు. ఎక్స్ప్రెస్ హైవే కోసం వైసీపీ నేతలు చెరువులను ధ్వంసం చేస్తున్నారన్నారు. సహజ వనరులైన గ్రానైట్ను దోపిడీ యథేచ్ఛగా సాగుతుందన్నారు. దోపిడిని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, విద్యార్థులకు నాసిరకం భోజనం, అంగన్వాడీ కేంద్రాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్న నిత్యవసర వస్తువులు స్థానిక డబ్బాల్లో విక్రయించి లబ్ధిపొందడం వంటి చర్యలకు పలువురు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు స్థల సేకరణ జరిగినప్పటికీ జడ్పీ చైర్మన్ ధనుంజయ రెడ్డి, మంత్రి నారాయణస్వామి ఆధిపత్య పోరులో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం జరగకుండా ఆగిందన్నారు. సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ఎన్డీఏ అభ్యర్థులను ప్రజల కోరారు.

విస్తృతంగా ప్రచారాలు

టిడిపి కనుమరుగు కావటం తథ్యం: ఎంపి

ప్రజాశక్తి- పుంగనూరు

రాష్ట్రంలో త్వరలో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కనుమరుగు కావటం తథ్యమని చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డప్ప, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డిలు అన్నారు. పుంగనూరు మున్సిపాలిటీలో 15వ వార్డు కౌన్సిలర్ మనోహర్‌తో కలిసి

నక్కబండ ప్రాంతంలోశనివారం విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 జరుగు శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, దాని కూటమి పార్టీలు కనుమరుగు కావటం తథ్యమన్నారు. రాష్ట్రంలోజగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏ రాష్ట్రంలోనూ జరగలేదని అభివృద్ధిని చూసి అందరూ ఆదరించాలన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని మించి నియోజకవర్గంలో జరిగిందన్నారు. గతంలో ఎప్పుడూ ఇంత అభివృద్ధి జరగలేదని వారు పదవులు అనుభవించరే కాని ప్రజాభివృద్ధిని మరిచారని విమర్శించారు. అందరూ తప్పకుండా మీ అమూల్యమైన రెండు ఓట్లు ను ఫ్యాన్ గుర్తు పై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోవైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భూమన ప్రచారం

తిరుపతి సిటీ: టీటీడీ ఛైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి శనివారం సాయంత్రం స్థానిక 47వ డివిజన్ 193, 194 పోలింగ్ బూత్‌ల పరిధిలో కార్పొరేటర్ కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం

విస్తృతంగా నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేయాలని అభ్యర్థించారు. భూమన అభినయ్, గురుమూర్తిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మేయర్ డాక్టర్ శిరీష, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, మల్లం రవిచంద్రా రెడ్డి, దేవదానం, విడగొట్టు రమణ, పాదిరి ద్వారకనాథ రెడ్డి, కరుణాకర రెడ్డి, మాధవ నాయుడు పాల్గొన్నారు.

జనసేన పార్టీ నుంచి వైసిపిలో చేరిక...

47వ డివిజన్ జనసేన పార్టీ నాయకులు ప్రసన్న కుమార్, కార్తీక్, పెరుమాళ్, నారాయణ, కృష్ణ, రమేష్, సుబ్బు, గణేష్, ధనపాల్, ప్రశాంత్ కుమార్ తదితరులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక జీవకోన వద్ద శనివారం సాయంత్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు విడగొట్టు రమణ ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరగా.. టీటీడీ ఛైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి కండువాలు కప్పి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు.

గూడూరు టౌన్: గూడూరు మండల పరిధిలోనేఇ పారిచెర్ల రాజుపాలెం, వెడిచెర్ల, కొండగుంట, కుందకూరు, గొల్లపల్లి, కొమ్మనేటూరు, కందలి, తుంగపాలెం, నాయుడుపాలెం తదితర గ్రామాల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ స్థానిక నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా ఆయన

మాట్లాడుతూ ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను చేరవేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు. వైసిపి హయాంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ వైసిపికి అపూర్వ స్పందన లభిస్తోందని, సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. సీనియర్ నాయకులు యద్దల నరేంద్రరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: ఉడమలకుర్తి గ్రామపంచాయతీలో చిట్టి మహేష్ ఆధ్వర్యంలో వైసిపి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. వెంకటాపురం చిలమాకులపల్లి గ్రామపంచాయతీ నుండి జనసేన సైనికులు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వెంకటాపురం చిరంజీవి రెడ్డి కుమారుడు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మితో కలిసితో కలిసి వైఎస్ఆర్సిపి మేనిఫెస్టోలను ఇంటింటికి తీసుకెళ్లి వివరించారు. స్థానిక సర్పంచ్ ఏకంబరం, గోవిందయ్య, రమణ, ప్రసాద్ రెడ్డి, రవివర్మ, యుగంధర్ రెడ్డి, సురేష్ వర్మ, జనార్ధన్ పాల్గొన్నారు.

పారిశ్రామిక హబ్‌గా మారుస్తా...

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్



ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గాన్ని పారిశ్రామిక హక్కుగా మారుస్తా ఓ అవకాశం ఇవ్వండి అని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. శనివారం మండలంలోని నెలవాయి, ఎన్ఆర్ పురం గ్రామపంచాయతీలో మండల పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలను ఇంటిటికీ తీసుకెళ్లి వివరించారు. డాక్టర్ థామస్ తనయుడు రాహుల్ ప్రచారంలో పాల్గొన్నారు. రాజశేఖర్ నాయుడు, భాస్కర్ నాయుడు, మాధవ నాయుడు, పేనేని ధనంజయ నాయుడు, విజయ్ బాబు, రమేష్, కేఎం.రవి హేమాద్రి యాదవ్ పాల్గొన్నారు.

థామస్ భార్య, కొడుకు ప్రచారం

గంగాధర నెల్లూరు: మండలంలోని చిన్నవేపంజేరి, బంగారెడ్డిపల్లి పంచాయతీలలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి థామస్‌ను గెలిపించాలని అతని భార్య శాంతిరెడ్డి, కొడుకు రోషన్‌లు ప్రచారం నిర్వహించారు. శనివారం ఈ సందర్భంగా ప్రతి ఓటరు దగ్గరికి వెళ్లి టిడిపి ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓట్లనువేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలను ఓటర్లను కలుపుకొని ముందుకెళ్తున్నామని, టిడిపి ప్రభుత్వం అధికారం చేపడితే రాష్ట్ర ప్రజలు అభివృద్ధి పథంలో నడుస్తారని చెప్పారు. మండల పార్టీ అధ్యక్షుడు స్వామిదాస్, యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వెంకటేష్, రాంబాబు నాయుడు, నరసింహులు నాయుడు, పుష్పరాజ్, జ్యోతి యాదవ్, సంపత్, శాంత కుమార్ పాల్గొన్నారు.

గాలి భానుప్రకాష్ ప్రచారం

పుత్తూరు టౌన్: మున్సిపాలిటీలో దళితవాడ కాలనీ, ముద్దు కృష్ణాపురం, వినాయకపురం, నెత్తం దళితవాడ, ఎన్జీవో కాలనీలో నగరి నియోజవర్గం బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ అరాచకాలను అంతం చేయాలంటే తెలుగుదేశం పార్టీ



అధికారంలోకి రావాలన్నారు. అందుకే ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకే ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఎం.నిషీధ రాజు, టిడిపి చిత్తూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, చిత్తూరు పార్లమెంట్ రాష్ట్ర యువత మీడియా కోఆర్డినేటర్ డిజి ధనపాల్, ఓబీసీ అధ్యక్షులు షణ్ముగం రెడ్డి, కోలా సుధాకర్, జలకం సునీల్ కుమార్, నగిరి నియోజవర్గం జనసేన ఇన్చార్జ్ మెరుపులు మహేష్, టిడిపి పుత్తూరు మండల అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు పాల్గొన్నారు.

భానుప్రకాష్‌ను గెలిపించాలని నాయకుల ప్రచారం

నగిరి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో తెలుగుదేశం నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం చేశారు. చిత్తూరు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న దగ్గుమల్ల ప్రసాద్ రావు, నగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆంజనేయకొండ గుట్టపై గల ఎస్టీ కాలనీవాసులు యువకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు రమేష్, నాయకులు మహేంద్ర బాబు, గోపి, జయ చంద్ర, సతీష్ నాయుడు, రమేష్ పాల్గొన్నారు.

మళ్ళీ.. జగన్ మాటలు నమ్మొద్దు..

పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్

ప్రజాశక్తి- చిత్తూరుడెస్క్

మళ్ళీ జగన్ అధికారంలోకి వస్తే ఏపి రాష్ట్రం ఆర్థిక పరిస్థితులు సోమాలియా, శ్రీలంకలా మార్చేస్తారని, మోసానికి కేరాఫ్ అడ్రస్ జగన్ అండ్ కో-బ్యాచ్ అని పూతలపట్టు టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ అన్నారు. శనివారం సాయంత్రం యాదమరి మండలం, వేపనపల్లె గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆయన మీడియా ముఖంగా ఎన్డిఏ ఛార్జ్ షీట్‌ను విడుదల చేసి వైసీపి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఒక్క ఛాన్స్‌తో అధికారంలోకి వచ్చి జగన్ పదేపదే అబద్దాలు చెబుతూ ప్రజల్ని మోసం చేస్తున్నారని, పెత్తందారి పాలనలో రాష్ట్రం విధ్వంసంగా మారిందన్నారు. పాదయాత్రలో 730 హామీలు ఇచ్చిన జగన్ అందులో 85శాతం హామీలు కూడా అమలు చేయలేదన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి జగన్ చేసిన మోసాలు, నేరాలు ప్రజలకు తెలియజేసేందుకు తెలుగుదేశం పార్టీ ఎన్డిఏ ఛార్జ్ షీట్‌ను ఆన్‌లైన్‌లో విడుదల చేయడం జరిగిందన్నారు. 99 శాతం హామీలు అమలు చేశానని పదేపదే అబద్దాలు చెబుతూ ప్రజల్నీ మరొకసారి చేస్తున్నాడని, ధరలు, పన్నులు, ఛార్జీలు, పెంచి పేదలపై భరించలేని భారాన్ని మోపాడని తెలిపారు. ల్యాండ్, శాండ్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం మొదలైన సహజ వనరులను జగన్ దోచుకున్నాడని విమర్శించారు. మద్యపానంను నిషేధించి

ఓట్లు అడుతానని చెప్పిన జగన్ మద్యం రేట్లను విపరీతంగా పెంచి, ప్రాణాంతకమైన రసాయనాలు ఉపయోగించి ప్రజల జీవితాలతో జగన్ అండ్ కో ఆడుకుందన్నారు. విషపూరిత మద్యం సేవించి 35లక్షల మంది ఆరోగ్యాలు, 30 వేల మహిళల మాంగల్యాలు మంట కలిసిందన్నారు. 13 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిన జగన్ ఆ భారంను ప్రజలపై మోపాడన్నారు. మళ్లీ మోసగాళ్ళ మాటలు నమ్మొదని, ప్రజలందరూ ఆలోచించి కూటమిని ఆదరించాలని కోరారు. కూటమి గెలుపు ప్రజల గెలుపు అవుతుందని పూతలపట్టులో కూటమి అభ్యర్థించారు. విజయడెయిరీని తెరిపిస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చిన జగన్ మాట తప్పి 6 వందల కోట్ల రూపాయల ఆస్తులను 35 కోట్లకే అమూల్ డెయిరీకి కట్టబెట్టాడని తెలిపారు. ప్రభుత్వం లెక్క లేని తనం కారణంగా మామిడి రైతాంగం పూర్తిగా దెబ్బ తినిందని, ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ తీసుకొచ్చి వందల కోట్లు దారి మళ్ళించడం కారణంగా అభివృద్ధి ఆగిందని చెప్పారు. బీసీలను సాధికారంగా అందలం ఎక్కిస్తానని నమ్మించి మోసం చేసాడని, అరాచకాలు మభ్య పెట్టుకోవడం కోసం వందల కోట్ల రూపాయలు పబ్లిసిటీ కోసం జగన్ వృథా చేశాడని మురళిమోహన్ తెలియజేశారు.

జగన్ పై ఎన్ఆర్ఐ సమరభేరి

బాబొస్తే ఎన్ఆర్ఐ తరపున లక్ష ఉద్యోగాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : జగన్ అరాచక పాలనలో మునిగిపోతున్న ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడేందుకు టీడీపీ ఎన్ఆర్ఐ సమరభేరి మోగించిందని ఆ విభాగం నాయకులు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో శనివారం టిడిపి ఎన్ఆర్ఐ విభాగం నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. టిడిపి ఎన్ఆర్ఐ గల్ఫ్ కౌన్సిల్ మెంబర్ కె.వెంకట్ మాట్లాడుతూ జగన్ చేతకాని పాలనలో అధోగతి పాలవుతున్న ఆంధ్రరాష్ట్రాన్ని చూసి ప్రపంచంలోని ఎన్ఆర్ఐలంతా గుండెలు పగిలేలా కన్నీటి పర్యంతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందనీ, ప్రజలకు సామాజిక, ఆర్థిక, స్థిరాస్తి భద్రత కూడా లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశీ మారకద్రవ్యం ద్వారా దేశ, రాష్ట్ర జిడిపిలో వృద్ధిని తీసుకొస్తున్న ఎన్ఆర్ఐలను వైసిపి నాయకులు గుంటనక్కలంటూ పోల్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో ఎంతమంది యువకులు ఉన్నత చదువులు చదివి విదేశాలకు వెళ్లి ఎన్ఆర్ఐలుగా స్థిరపడ్డారనీ, మాతృభూమి రుణం తీర్చుకోవడం కోసం తిరిగి వారివారి గ్రామాలు, పట్టణాలకు వెళ్లి అభివృద్ధి చేశారని వివరించారు. మరి నేడు రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలంతా చూస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాక, ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాక యువత ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వలస పోతుందని ఆవేదన చేశారు. ఎన్డీఏ కూటమిలోని చంద్రబాబు అధికారంలోకి వస్తే వారిస్తామన్న 20 లక్షల ఉద్యోగాలకు తోడు ఎన్ఆర్ఐల తరుపున తాము మరో లక్ష ఉద్యోగాలు యువతకు స్పష్టం చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఏకైక మార్గం చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలనీ, రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలోని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. తిరుపతి ఎంపీగా వరప్రసాద్‌ను, శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపిస్తేనే ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుమల, శ్రీకాళహస్తి ఆలయాలు సుభిక్షంగా ఉంటాయని చెప్పుకొచ్చారు. ఎన్ఆర్ఐలు డాక్టర్ హరిప్రసాద్, ఉదయ ప్రకాష్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చెప్పాడంటే చేస్తాడంతే..

మాట తప్పని నాయకుడు భరత్ రెడ్డి
సొంత పార్టీలో నిరాదరణ
కల్వగుంట పయనమెటో..

ప్రజాశక్తి -తొట్టంబేడు:

ప్రముఖ సంఘ సేవకులు... మంచికి మారుపేరు... వివాదరహితులు... సామాజికసేవకు నిర్వచనం... వందలాది మంది అనుచర గణం... దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి వీరాభిమాని... బియ్యపు మధుసూదనరెడ్డి విజయానికి నిరంతరం కృషి చేసిన యువనేత... కలవగుంట భరత్‌రెడ్డి కలనెరవేరేటట్లు కనిపించడం లేదు. ధర్మకర్తల మండలిలో స్థానం కల్పిస్తారనుకుంటే అదీ చేయలేదు. అందుకే ఆయన శ్రీకాళహస్తి వైసీపీ నేతల తీరుపై ఆయన వర్గం తీవ్రఅసంతృప్తితో ఉన్నారు. భరత్ రెడ్డి మాట కోసం ఎదురుచూస్తున్నారు..

తొట్టంబేడు మండలం రాంబట్లపల్లెకు చెందిన కలవగుంట భరత్‌రెడ్డికి శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. ఈయన నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటారు. అందులో భాగంగానే ప్రభత్వబడుల్లో చదివే విద్యార్థులకు ప్రతియేటా విద్యాపరీక్ష సామగ్రి

నిరుపేదలకు అన్నదానం చేస్తున్న భరత్ రెడ్డి

పంపిణీ చేస్తుంటారు. పేద విద్యార్థుల చదువు కోసం ఆర్థికసాయం కూడా చేస్తుంటారు. తొట్టంబేడు, శ్రీకాళహస్తి మండలాల్లో యువతకు క్రీడా సామాగ్రి పంపిణీ చేస్తూ వారికి క్రీడల పట్ల ఆసక్తి పెంచుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు సామాజిక భద్రత పింఛను టెక్నికల్ సమస్య వల్ల ప్రభుత్వం ఇవ్వకపోతే కలవగుంట భరత్‌రెడ్డి తన సొంతసొమ్ము అందచేస్తూ వారి ఆకలి తీర్చుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉత్పన్నమైతే తన సొంత నిధులతో ప్రజల దాహార్తి తీర్చుతూ వారి అభిమానం చూరగొంటున్నారు. రోడ్లు దెబ్బతింటే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తున్నారు. యూత్‌కు ఉద్యోగాలు, తొట్టంబేడు పరిధిలో ఉన్న ప్రభుత్వాసుపత్రిలో కనీస మౌలిక వసతులు లేకపోతే వసతులు లేకపోతే సొంత నిధులతో ఆసుపత్రిలో మంచాలు, బెడ్లు, మందులు అందించారు. పలు గ్రామాల్లో గుడిలను నిర్మించి గ్రామస్తులకు అందజేశారు.

కలవగుంట భరత్ రెడ్డి 12ఏళ్లగా వైసీపీలో బియ్యపు మధుసూదనరెడ్డి వెంట నడుస్తున్నారు. 2014 మధుసూదన్ రెడ్డి ఓడిపోయిన, పక్క పార్టీకి వెళ్లకుండా వారితో ప్రాణాలకు తెగించి పోరాడి ప్రతి వైసిపి కార్యకర్తలకు అండగా ఉండి అప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి నాయకులతో పోరాడి పోలీసులతో బెదిరించిన కూడా కేసులు పెట్టినా కూడా నిలదొక్కుకొని బెదరకుండా ఆయన వెంటే పయనం సాగించాడు.

2019లో జరిగిన సాధారణ ఎన్నికల్లో శ్రీకాళహస్తిలో బియ్యపు మధుసూదనరెడ్డి విజయం సాధించడానికి కలవగుంట భరత్ రెడ్డి తనవంతు పాత్ర పోషించారు. వైసీపీ అధికారంలోకి వస్తే తొట్టంబేడు మండల స్థాయిలో మంచి పదవి, నామినేటెడ్ పోస్టులు ఇస్తామని ఈయనకు హామీ ఇచ్చారు. ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలిలో కూడా చోటు కల్పిస్తామన్నారు. అయినా భరత్ రెడ్డికి ఏ పదవీ ఇవ్వలేదు. అయినా ఈయన వైసీపీ కోసం పనిచేస్తూనే ఉన్నారు. ధర్మకర్తల మండలిలో రెండవ సారైనా తనకు అవకాశం కల్పిస్తారని భరత్ రెడ్డి వర్గీయులు ఆశగా ఎదురు చూశారు. అయితే శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి మళ్లీ ఈయనకు రిక్తహస్తం చూపారు. సార్వత్రిక ఎన్నికల కోడ్ వచ్చి ఆయా పార్టీ నాయకులు ప్రచారంలో ముమ్మరంగా ఉన్నారు. ఆయన అనుచరులు భరత్‌రెడ్డి మాట కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. భరత్ రెడ్డికి ఈ ఐదేళ్ల వ్యవధిలో ఎలాంటి పదవి ఇవ్వక పోవడంతో ఆయన,ఆయన అనుచరులు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. భరత్ రెడ్డి నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ఆయన అనుచరులు తెలుపుతున్నారు. ఇప్పటికే భరత్ రెడ్డి పలు గ్రామాల్లో పెద్ద మనుషులతో మంతనాలు జరిపినట్లు సమాచారం. త్వరలోనే యువతతో భేటీ అయి అందరితో మాట్లాడి తన నిర్ణయాన్ని ప్రకటిస్తాడని ఆయన అనుచర వర్గం అంటున్నారు. తెలుగుదేశంలో కూడా ఇతనిపై మంచి అభిప్రాయం ఉంది. కమిట్మెంట్ ఇచ్చాడంటే ఎంత దూరమైనా వెళ్తాడు న్యాయంగా ఉంటాడని అభిప్రాయం ఉంది. గత టిడిపి ప్రభుత్వంలో ఎన్నోసార్లు ఆయన్ని పార్టీలోకి రమ్మని మంతనాలు చేశారు. ఇలాంటి తరుణంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి. కలవగుంట భరత్ రెడ్డికి సరైన స్థానం కల్పిస్తే వైసీపీకి మరింత బలం చేకూరుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ఈయనను ఆశీర్వదిస్తారో ..? లేదో...? వేచి చూడాలి.

వలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని చెందోడు పంచాయతీ పరిధిలోని 11 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా కోట ఎంపీడీవో శంకరయ్యకు శనివారం రాజీనామా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ తమ పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేశామని తెలిపారు. స్థానిక ఎంపిడిఓ శంకరయ్య మాట్లాడుతూ మండలంలో అన్ని పంచాయతీలలో 294 మంది వాలంటీర్లు ఉండగా ఇప్పటి వరకు 104 మంది వాలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడీవో కార్యాలయంలో తమకు అందించారని తెలిపారు.

ఎంపిడివోకు రాజీనామా పత్రాలు అందిస్తున్న వలంటీర్లు

టిడిపి నుంచి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని అక్కుర్తి పంచాయతీ హరిజనవాడకు చెందిన టిడిపి నాయకులు సుమారు 30 కుటుంబాలు శనివారం శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై వైసిపి తీర్థం పుచ్చుకున్నామని, స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తుండడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

నేదురుమల్లి విజయానికి సహకరించండి: వైసిపి

ప్రజాశక్తి-డక్కిలి: వెంకటగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రామ్ కుమార్ రెడ్డి విజయానికి గిరిజనులు సమిష్టిగా కృషి చేయాలని తిరుపతి జిల్లా గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తలపల మల్లికార్జున్ పేర్కొన్నారు. డక్కిలి మండలంలోని పలుగోడు, ఆల్తూరుపాడు, మోపూరు రోడ్డు, సురాయి పాలెం గిరిజన కాలనీలలో ఆయన శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి గిరిజనులకు అందించిన సంక్షేమం గురించి వివరిస్తూ నేదురుమల్లి కుటుంబంతోనే వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గిరిజనుల పట్ల ఎంతో సానుకూలతతో ఉన్నారని, ఎమ్మెల్యేగా రాంకుమార్ రెడ్డిని, ఎంపీగా గురుమూర్తి ని గెలిపించాలని అభ్యర్థించారు.

ఉత్తమ పశువైద్యాధికారి పురస్కారం అందుకుంటున్న చందనప్రియ

పశు వైద్యాధికారికి ఉత్తమ పురస్కారం

ప్రజాశక్తి - సోమల: ప్రపంచ పశు వైద్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రమైన చిత్తూరులో జరిగిన ఒక కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ప్రభాకర్, చిత్తూరు డివిజన్ ఉపసంచాలకులు ఆరిఫ్ చేతుల మీదుగా సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి పశు వైద్యాధికారి చందన ప్రియకు ఉత్తమ పశువైద్యాధికారిగా ప్రశంసా పత్రాన్ని షీల్డ్ ను శనివారం అందజేశారు. ఇదే కార్యక్రమంలో సోమల పశుసంవర్ధక శాఖ ఏడి శ్రీనివాసులు నాయుడుకు ప్రశంస పత్రాన్ని షీల్డ్ ను అందించారు. చందన ప్రియ పశువులకు వైద్యం చేయడంలో , శస్త్ర చికిత్సలు చేయడంలో ఎంతో ప్రతిభ చూపిస్తోందని ఇందుకు ఈ పురస్కారాన్ని అందించామని అధికారులు తెలిపారు.

జ్వరాల కట్టడికి ఆరోగ్య చర్యలు: డాక్టర్ చంద్రకళ

ప్రజాశక్తి -దొరవారిసత్రం : జ్వరాల కట్టడికి అన్ని రకాల ఆరోగ్య చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారిణి చంద్రకళ పేర్కొన్నారు. దొరవారి సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కట్టువపల్లిలో శనివారం 104 వాహనం ద్వారా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారిణి చంద్రకళ ఆ గ్రామంలో జ్వర లక్షణాల ఉన్న వారిని పరీక్షించి పలు ఆరోగ్య సలహాలతో అవసరమైన వైద్యం అందించారు. మందులు, ఇంజక్షన్లు వేశారు. ఆ గ్రామంలో కొన్ని రోజులుగా కొందరు జ్వరాలు సోకి కీళ్ల నొప్పులతో అస్వస్థతకు గురై కొందరు ప్రైవేటు వైద్యం పొందారు. వైద్య సిబ్బంది ఈ సంఘటనపై ఆ గ్రామంలో క్రమంగా వైద్య శిబిరాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారు. డాక్టర్ చంద్రకళ దృష్టికి ఆ గ్రామ సమస్యను తీసుకెళ్లడంతో అనారోగ్య బారిన పడి అస్వస్థతకు గురికావడానికి కారణాలు ఏమిటో తెలుసుకోవాలని కొందరి రోగుల నుండి రక్తం శాంపిల్స్ తీసి జిల్లా కేంద్రానికి పంపించి తెలుసుకుంటామని ఆమె తెలిపారు. ఎవరికైనా రక్త పరీక్షలు చేసుకోవాలనుకుంటే దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేస్తారని తెలిపారు. ప్రధానంగా గ్రామంలో పారిశుద్ధ్య సమస్య పట్టించుకోవడం లేదని, వాటర్ ట్యాంక్ క్లీనింగ్ సరే లేదని, దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని డాక్టర్ దృష్టికి తెచ్చారు. ఆరోగ్య సిబ్బంది వైపు నుండి అన్ని రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి జ్ఞానేశ్వరి, ఎఎన్ఎంలు వజ్రమ్మ, మహాలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య, ఆశా వాలంటీర్స్ బుజ్జమ్మ, ద్వారక, పాల్గొన్నారు.

వైద్యశిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

ఈ సంస్కృతి మంచిది కాదు: పులివర్తి సుధారెడ్డి

ప్రజాశక్తి -రామచంద్రాపురం (తిరుపతి రూరల్): చంద్రగిరిలో నామినేషన్ సమయంలోచెవిరెడ్డి అనుచరులు ప్రదర్శించిన సంస్కృతి మంచిది కాదని పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శనివారం తిరుపతి రూరల్ మండలం, రఘునాథ్ రిసార్ట్స్ లోని వారి స్వగృహంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొన్న నామినేషన్ గొడవలు, నిన్న తిరుచానూరులో క్యాండిల్ ర్యాలీ గురించి నిజాలు తెలియాలనే మీడియా ముందుకు వచ్చానన్నారు. నామినేషన్ పండుగను ఎమ్మెల్యే నాశనం చేశారన్నారు. పది రోజులు నుంచి వైసీపీ నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో టీడీపీలో చేరుతున్నారు. చూసి ఓర్వలేక దాడుల కుట్రకు ఎమ్మెల్యే తెరలేపారని విమర్శించారు. తిరుచానూరులో ర్యాలీ ఎందుకు చేసారో అర్థం కాలేదు. క్యాండిల్ పట్టుకుంటే డబ్బులు ఇస్తామని చెపితే వెళ్లామని మహిళలు చెప్పారు. గంజాయి మత్తులో చిన్న బిడ్డను చిదిమేసిన మానవ మృగాలు పై క్యాండిల్ ర్యాలీ ఎందుకు చేయలేదు ?' అని ప్రశ్నించారు. స్కూల్ విద్యార్థినికి గంజాయి అలవాటు చేస్తే క్యాండిల్ ర్యాలీ గుర్తు రాలేదా?ఇసుక గోతిలో పడి ఓ విద్యార్థి మృతి చెందితే నో క్యాండిల్ ర్యాలీ.. ఎమ్మెల్యే కు బిడ్డల తల్లుల కడుపుకోత ఖచ్చితంగా తగులుతుందన్నారు.

తప్పి పోయిన వ్యక్తి ఆచూకీ తెలపండి..

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ప్రకాశం జిల్లాకు చెందిన పొట్టి శ్రీనివాస్ ఈనెల 22వ తేదీన తిరుపతిలో తప్పి పోయాడని, ఆయన ఆచూకీ తెలిసినవారు తమకు సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు కోరారు. ప్రకాశం జిల్లా బెస్త వారి పేట మండలం కోనపల్లి గ్రామానికి చెందిన పొట్టి శ్రీనివాసులు శ్రీవారి దర్శనార్థం తిరుపతికి వచ్చి ఈనెల 22వ తేదీ తిరుపతి రైల్వే స్టేషన్ లో తప్పిపోయాడు. అతని వద్ద ఓ బ్యాగ్ ఉంది. చుట్టు పక్కల వెతికినా కుటుంబ సభ్యులు ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసినవారు 9010712027 , 8332008328 ,8688454475 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు కోరారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయండి..

నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

పజాశక్తి- వెంకటగిరి: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదివారం వెంకటగిరి త్రిభుని సెంటర్లో ఏర్పాటు చేయనున్న ఎన్నికల ప్రచార కార్యక్రమానికి రానున్నరని, ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వెంకటగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక నేదురుమల్లి నివాసం ఎన్ జే ఆర్ భవన్ లో తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఎం గురుమూర్తి, వైసిపి క్రియాశీలక నాయకులు కే ధనంజయరెడ్డి , కలిమిలి రాంప్రసాద్ రెడ్డి , పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి శనివారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకటగిరికి వస్తున్నారని ఈ సభకు అందరై తరలి రావాలన్నారు. ఎండల ప్రభావం నుండి ఇబ్బందులు పడకుండా పార్టీ శ్రేణులు వారికి నీరు, మజ్జిగ వంటి ఉప శమనాలు అందించే సహాయంగా ఉండాలని సూచిం చారు.

- మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

మేనిఫెస్టో అమలు చేసిన ఘనత జగన్ దే...

ఎన్నిక ల్లో ఇచ్చిన మేనిఫెస్టోను 99 శాతం అమలు చేసి చూపిన నాయకు డు, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. టిడిపి ఎన్నికల్లో మేనిఫెస్టో ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీ పోర్టల్ లో సైతం మాయం చేసిన ప్రతిపక్ష నేత చంద్రబాబు మాటలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. రాష్ట్రంలో మళ్లీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి కన్వీనర్ ఢిల్లీ బాబు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎస్ బాలయ్య, నాయకులు దొంతు బాలకృష్ణ, ఎల్ కోటేశ్వరరావు, నక్క వెంకటేశ్వర రావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలు ప్రశాంతం

ప్రజాశక్తి- సత్యవేడు: సత్యవేడు జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో 2024- 2025 సంవత్సరానికి సంబంధించి ఐదవ తరగతి ప్రవేశ నిమిత్తం శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిసింది. పరీక్షల చీఫ్ ,పాఠశాల ప్రధాన ఆచార్యులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ అధికారి రేష్మ పర్యవేక్షణలో ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలకు 83 మంది విద్యార్థులు హాజరు కావాల్సిఉండగా 59 మంది హాజరైనట్టు ఈ సందర్భంగా పరీక్షల చీఫ్ శ్రీనివాసులు పేర్కొన్నారు. 24 మంది గైరాజరైనట్లు ఆయన తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు పరీక్షలు నిర్వహించారు. నాలుగు గదులలో విద్యార్థులు పరీక్షలు రాశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవి పాల్గొన్నారు.

జగన్‌కు ఇంకోసారి అవకాశమిస్తే రూ.40 లక్షల కోట్లు అప్పు: టిడిపి

ప్రజాశకి-బుచ్చినాయుడు కండ్రిగ: ఒక్క చాన్స్ ఇస్తేనే 13 లక్షల కోట్లు అప్పులు చేశానని, ఇంకో చాన్స్ ఇస్తే రూ.40 లక్షల కోట్ల అప్పులు చేసి ఆంధ్రప్రదేశ్‌ని మరో శ్రీలంక చేస్తానని జగన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో అలా ఉందని టిడిపి జిల్లా కార్యదర్శి సముద్రాల సుధాకర్ నాయుడు ఎద్దేవా చేశారు. శనివారం వైసీపీ అధినేత జగన్ రెడ్డి రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ మెనిఫెస్టో గురించి సుదీర్ఘ ఉపన్యాసం చూస్తుంటే ఆయనలో ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. గత ఎన్నికల సమయంలో ప్రకటించిన మేనిఫెస్టోలో ఏఏ హామీలను నూరు శాతం అమలు చేశారో చెప్పలేని స్థితిలో ఉన్న జగన్ రెడ్డి తన ఓటమిని అంగీకరించినట్లేనన్నారు. చేతిలో అధికారం లేనప్పుడు జగన్ రెడ్డి చెప్పిన అబద్దాలను ప్రజలు నమ్మి గెలిపిం చారని, మరి ఐదేళ్ల తన పాలనలో రాష్ట్రంలో సాగించిన దమనకాండను ప్రజలు గమనిస్తున్నారని, వ్యవస్థలను భ్రష్టు పట్టించిన తీరును నిస్సహాయంగా చూసిన ఆంధ్రులు ఎలా మరిచిపోతారని ప్రశ్నించారు. యువత భవిష్యత్తుతో ఆడుకోవడం, నకిలీ మద్యంతో దోచుకోవడం, కనీస అభివృద్ధి పనులకు ప్రజలు నోచుకోక పడిన ఇబ్బందులతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగన్ రెడ్డికి పట్టభద్రులు రుచిచూపించినా ఆయన పనితీరు మారలేద న్నారు. అలాంటి పరిస్థితులే వచ్చే జనరల్ ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు వైసిపికి రుచి చూపిస్తారని, అందుకు సిద్దంగా ఉండాలని జగన్ రెడ్డికి హితవు పలికారు.

సముద్రాల సుధాకర్ నాయుడు

అభివృద్ధి చూసి ఓట్లు వేయండి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఓజిలి : 'రాష్ట్రంలో అభివృద్ధి చూసి ఓట్లు వేయండి..' అంటూ సూళ్లూరు పేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఓటర్లను అభ్యర్థించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వైసిపి మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి , సర్పంచులు పంజాం వసంత కుమారి , కొణిదల విజయమ్మ , కొండూరు సుకుమార్ రాజు , ఎల్ల సురేష్ రెడ్డి, ఖాదర్ బాషా , పెనుగుంట శేషమ్మ ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ ఐదేళ్ల ప్రభుత్వంలో కొనసాగిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ రానున్న ఎన్నికల్లో పేద ప్రజలకు జరిగే మంచిని తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి వల్లే సాధ్యమ వుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి , జెడ్‌పిటిసి గుంటమడుగు రవీందర్ రాజు, వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్ నాయుడు, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా, దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి ,కొండూరు దామోదర్ రాజు , ఉచ్చూరు హరినాథ్ రెడ్డి , ముమ్మడి సుబ్బారావు యాదవ్ , ప్రభాకర్ రాజు, కుమార్ నాయుడు , మొక్కపాటి ప్రసాద్ , బల్లి సుధాకర్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

వాహన చోదకులకు ఎస్ఐ హెచ్చరిక

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: ఎన్నికల నేపథ్యంలో తిరుపతి ఎస్పి ఆదేశాల మేరకు బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాలను, ప్రైవేటు వాహనాలను బుచ్చినాయుడు కండ్రిగ ఎస్ఐ వెంకట నరసింహం ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ఆదిలక్ష్మి గిరిజన కాలనీ, ఆర్అండ్‌బి రోడ్డు, స్థానిక చెక్‌పోస్టు వద్ద ఆకస్మికంగా వాహనాలను, ఆటో, కారు, వివిధ వాహనాలను క్షుణ్ణంగా పరిశీంచారు. వాహనాలుకు కావాల్సిన డ్రైవింగ్, లైసెన్స్, హెల్మెట్, తదితర లాంటి ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా ఉన్నాయా? లేదా అని ఆరా తీశారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ ఉందా.. లేదా? అని పరిశీలించారు. లేదంటే అప్పటికప్పుడే నెంబర్ ప్లేట్ వేసుకునే విధంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం నగదు వాహనాల్లో ఉంటే వాటిని సీజ్ చేసి ప్రభుత్వానికి అప్పగిస్తామని అక్రమాలకు తావులేకుండా ఎన్నికల నిబంధనలకు అనుకూలంగా విధులు నిర్వహిస్తున్నామని ఎస్ఐ వెంకట నరసింహం తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గణపతి రంగా, నరేష్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుకాసురులపై చర్యలు తీసుకోండి..

రెవెన్యూ అధికారులకు వినతి- పట్టించుకోకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెరణి దళితవాడ యువత హెచ్చరిక

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్: 'ఇసుకాసురులపై చర్యలు తీసుకోండి సారూ..!'అని రెవెన్యూ అధికారులను తెరణి దళితవాడ యువత కోరింది. లేకుంటే కలెక్టర్, జిల్లా కోర్టుకి ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. ఎన్నిల కోడ్ తర్వాత కూడా ఇష్టానుసారంగా తెరణి కుశస్థలి నదిలో ఇసుక తోడేస్తున్న ఇసుక మాఫియాను అరికట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టులు నిబంధనలు లేక్కచేయ కున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందించినా నగరి ఎమ్మార్వో, నగరి ఆర్టీవో పట్టించుకోవడం లేదని వాపోయారు. తెరణి దళితువాడ స్మశానాన్ని సైతం తోడేస్తున్నా అధికారులు, రెవెన్యూ అధికారులు చోద్యం

చూస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఇకపై చర్యలు తీసుకోకపోతే ఎలక్షన్ కమిషన్, కలెక్టర్, జిల్లా కోర్టుకి ఫిర్యాదు చేయనున్నట్లు తెరణి దళితవాడ యువకులు తెలిపారు.

సంపూర్ణమ్మ భౌతిక దేహానికి నివాళులర్పిస్తున్న విజయానందరెడ్డి

సంపూర్ణమ్మకు నివాళి

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ఎస్ఆర్‌పురం మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ చంద్రశేఖర్ రెడ్డి తల్లి సంపూర్ణమ్మ (90) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న చిత్తూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంసి విజయానంద రెడ్డి తన సొంత పంచాయతీ అయిన కొత్తపల్లి గ్రామ పంచాయతీలో నాయకులు, కార్యకర్త లతో కలిసి సంపూర్ణమ్మ, పలువురు సీనియర్ నాయకు లు భౌతిక కాయానికి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ విజయబాబు, దేవరాజు రెడ్డి, రిటైర్డ్ టీచర్ దొరస్వామి, కోటిరెడ్డి బాబు, మోహన్, కిరణ్, డిసెంబర్ శెట్టి, గోవిందరెడ్డి, మార్కొండయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

వైసిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-పూతలపట్టు: పూతలపట్టు మండలంలోని ఆకనాం బట్టు, శేషాపురం గ్రామాల్లో వైసిపి నాయకులు శనివారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. గత ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందించారు. వైసిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే పేదలు మరింత అభివృద్ధి చెందుతారని తెలిపారు. టిడిపి హామీలు గతంలో అమలుకు నోచుకోలేదని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సచివాలయాల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ద్వారా రెడ్డి, సర్పంచి ఎంఎస్ మణి, మండల కన్వీనర్లు జయ చంద్రారెడ్డి, రాజరత్నం రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ ఖాదర వల్లి పాల్గొన్నారు.

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మానవత్వం

ప్రజాశక్తి -వెదురుకుప్పం: గంగాధర నెల్లూరు నియోజకవర్గ పరిధిలో శనివారం చోటుచేసుకున్న ఓ ప్రమాద సంఘటనలో వైసిపి జిడి నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి తమ మానవత్వం చాటుకున్నారు. గంగాధర నెల్లూరు మండల కేంద్రం దగ్గర రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి తీవ్ర గాయాలతో పడి వుండడం చూసి స్పందించిన ఆమె వెంటనే ప్రాథమిక ప్రథమ చికిత్స కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తన ఉదారతను చాటు కున్నారు. ఆమె చేసిన ఈ పనికి చాలా మంది ప్రశంసిం చారు. గాయపడిన వ్యక్తి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈమె వెంట నాయకులు బోడి రెడ్డి నారాయణరెడ్డి, నాయకులు ఉన్నారు.

క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలిస్తున్న కృపాలక్ష్మి

మాట్లాడుతున్న ముస్లిం మైనార్టీ నాయకులు

విఎన్ఆర్ వెంటే ముస్లిం మైనార్టీలు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ముస్లీమ్ మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేసిన ఎం సి విజయానందరెడ్డి వెంటే ముస్లిం మైనార్టీలున్నారని ముస్లిం మైనార్టీ పెద్దలు స్పష్టం చేశారు. శనివారం స్థానిక వైసిపి కార్యాలంయలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముస్లిం నాయకులు అల్లాఉద్దీన్ మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గంలో ఎంసి విజయానందరెడ్డి కూరగాయల మార్కెట్ గేటు వసూలు తన స్వంత నిధులు చెల్లించడం, ముస్లీమ్ షాదీ మహాల్ అధునీకరణ కోసం నిధులు ఇవ్వడం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారని ప్రతి రంజాన్ పర్వదినం రోజున ముస్లీమ్‌ల కోసం నిత్యావసర సరుకులు, నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వైసిపికి అండగా నిలుస్తున్న విజయనందరెడ్డి విజయం కోసం చిత్తూరు నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీలు పని చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముస్లిం పెద్దలు, వైసిపి ముస్లిం నాయకులు నైషాద్ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

రామచంద్రాపురం (చంద్రగిరి): సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని తొండవాడ గ్రామ పంచాయ తీలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తల్లి చెవిరెడ్డి లక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శనివారం తొండవాడ లో నాయకులతో కలిసి ఈ ఎన్నికల్లో ఓటేసి తన కుమారుడు మోహిత్ ను గెలిపించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు. అనంతరం తొండవాడ గ్రామానికి చెందిన సాయికుమార్ యాదవ్‌ను ఆమె పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిఎస్‌సి అమలు కావాలంటే టిడిపి అధికారంలోకి రావాలి

మాజీ ఎంపీపీ కృష్ణవేణి జైకుమార్

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలంలోని లక్కనపల్లి పంచాయతీ పరిధిలో టిడిపి పార్టీ మాజీ ఎంపీపి కృష్ణవేణి జైకుమార్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి రాజేష్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి కరపత్రా లు పంచుతూ ఓటేసి చంద్రబాబు నాయు డిని గెలిపించాలని కోరారు. ఆయన ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, డీఎస్సీ అమలు చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉద్యోగం లేని వారికి నిరుద్యోగ భృతి, అంతే కాకుండా మరెన్నో పథకాలు అందుతా యన్నారు. పలమనేరు నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే శాసనసభ టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి దగ్గు మళ్ల ప్రసాదరావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల

ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపిపి కృష్ణవేణి జైకుమార్

ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యంశెట్టి, బైరెడ్డిసాయిగౌడు, స్థానిక మాజీ సర్పంచ్ రవిచంద్రగుప్త, టిడిపి పంచాయతీ కార్యదర్శి చెన్న కృష్ణ, పంచాయతీ పరిధిలోని టిడిపి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు

'దళిత ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి'

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: దళితులను నిలువెల్లా మోసం చేసి రాక్షస పరిపాలన సాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి ఈ దేశంలోనే జగన్మోహన్ రెడ్డి ఒక్కడేనని సమతా సైనిక దళ్ రాష్ట్ర అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది పాలేటి మహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కూల్ రద్దు చేసి లక్షా 40 వేల మంది ఎస్సీ, ఎస్టీ పిల్లల్ని నాణ్యమైన విద్యకు దూరం చేయడం, విదేశీ విద్దరు రద్దు దళితుల బిడ్డలను చదువులకు దూరం చేసి కుట్రతో ఉన్నత విద్యలు అభ్యసించే అవకాశం లేకుండా పథకాలను మార్చేసిన దుర్మార్గుడన్నారు. జగన్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలపై హత్యలు దాడులు పెరిగాయన్నారు. జరగబోయే ఎన్నికల్లో జగన్ పార్టీని రాష్ట్రంలోని దళితులు ఇంటికి పంపడం ఖాయ మన్నారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఎర్రచందన స్మగ్లరును అభ్యర్థిగా నిలపడం జగన్ అసమర్థతకు అరాచక పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు.

సంక్షేమానికి ఓటేద్దాం

మాజీ మేయర్ కటారి హేమలత

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సంక్షేమానికి ఓట్లేద్దామని మాజీ మేయర్ కటారి హేమలత అన్నారు. శనివారం నగరంలోని 33, 34, 4 డివిజన్లలోని గంగనపల్లి, కన్నయ్య నాయుడు కాలని, బాలాజీ కాలనీ, నజీర్ కాలనీ, కట్టమంచి లలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సతీమణి గురజాల ప్రతిమతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భావితరాలకు బాటలు వేసుకునేందుకు వీలుగా ఉమ్మడి పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి అధికారంలోకి రాగానే అందించే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వరదరాజులు, టిడిపి నేతలు కటారి లావణ్య, గోపి, కిషోర్,

ప్రచారంలో పాల్గొన్న మాజీ మేయర్ కటారి హేమలత

ఉదయ, లీలావతి, నీరజ, దుర్గ, కవిత, అను, సబిత, బాబు రెడ్డి, యల్లప్ప, శివకుమార్, చరణ్ కుమార్, రియాజ్, మున్నా, అబుల్, బుజ్జి, సోమశేఖర్, శ్రీనివాసులు, చందు, జ్యోతిరెడ్డి, జనసేనా నేతలు రూపేష్, ఉమ్మడి పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి - రామకుప్పం: రామకుప్పం మండల పరిధిలోని గొరివి మాకులపల్లి పంచాయతీ పరకలకుంట గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు శనివారం మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చిన్నకృష్ణ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా గత టిడిపి ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమాలు ప్రజలకు ఎంతో మేలు జరిగాయన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూడా చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజార్టీ లక్ష్యంగా తమ వంతు కృషి చేస్తామన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం లో ఏ ఒక్క అభివృద్ధి చేయకపోగా దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులతో ప్రజలు విసిగిపోయారన్నారు. గతంలో అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరారు. కార్యక్రమంలో గంట్లప్ప గౌడు, పెరుమాళ్, రామి రెడ్డి పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రత

పరిశీలించిన జిల్లా ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎస్వి.సెట్ ఇంజనీరింగ్ కళాశాలలోని ఈవీఎం స్ట్రాంగ్ రూములను శనివారం జిల్లా ఎస్పీ విఎన్.మణికంఠ చందోలు పరిశీలించి అక్కడ భద్రత, బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. స్టాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలు, పరిసరాలు, నిరంతరం బందోబస్తు చేపట్టే గార్డ్ పాయింట్, సిసి కెమెరాలు తదితర విషయాలు పరిశీలించారు. అలాగే భద్రత పరంగా ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక పోలీసులు, కేంద్ర పోలీసు బలగాలు సమన్వయంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ వద్ద ప్రహారా చేస్తు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారులు స్ట్రాంగ్ రూంలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలనీ, అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా ముందుస్తు చర్యలు చేపట్టాలని పలు అంశాలపై దిశ నిర్దేశాలు చేశారు.

ఘనంగా వేదం మొబైల్స్ వార్షికోత్సవం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తిరుపతి పట్టణం తిలక్ రోడ్‌లోని సెంట్రల్ పార్క్‌లో ఉన్న గోల్డెన్ ప్లాజా, వేదం మొబైల్స్ 24వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేదం మొబైల్ అధినేత ప్రభాకర్, షేక్ మీరా సాహెబ్, ఇండియన్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆముదాల ప్రభాకర్ మాట్లాడుతూ 24 సంవత్సరాల నుండి స్థానికంగా ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో మమ్మల్ని ఆదరిస్తున్న వినియోగదారులకు శ్రేయోభిలాషులకు అందరికీ మా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. అనంతరం వినియోగదారులకు బహుమతులు అందజేశారు. మీరా సాహెబ్ మాట్లాడుతూ మన వేదం మొబైల్స్ 24వ వార్షికోత్సవం జరుపుకుంటున్న అందుకు వేదం మొబైల్స్ అధినేత ఆముదాల ప్రభాకర్, వారి సిబ్బందిలకు శుభాకాంక్షలు తెలియజేశారు. వేదం మొబైల్స్ లో స్థానికంగా మొదట మంచి సర్వీస్ అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా'

ప్రజాశక్తి- రామచంద్రాపురం: రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజలు సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కనుపర్తి శ్రీనివాసు కుమార్తె చంద్రిక కోరారు. శనివారం మండలంలోని అనుపల్లి పంచాయతీలోని గ్రామాలలో తన తండ్రి కనుపర్తి శ్రీనివాసు గెలుపు కోసం ఆమె ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మార్పు రావాలి.... కాంగ్రెస్ అధికారంలోకి రావాలనే నినాదంతో విస్తృతంగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి గ్రామాలలో విశేష స్పందన లభించింది. కాంగ్రెస్ పార్టీతోనే ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకి ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచారం సాగించారు. కుమారి, ముంతాజ్, షేక్ మహబూబి, విమల, రజిని, జ్యోతి పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఇంటింటా ప్రచారంలో ఇండియా కూటమి అభ్యర్థి టిక్కీ రాయల్ దూసుకుపోతున్నారు. శనివారం సంతపేట తంగవేలు కాలనీ తిమ్మసముద్రం, మంగసముద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిక్కీ రాయాల్ మాట్లాడుతూ ఓటుని నమ్ముకోండి.. అమ్ముకోకండి.. మీ ఐదు సంవత్సరాల తలరాతను మీరే ఓటుతో మార్చుకోవడంతోపాటు చిత్తూరు అభివృద్ధి చేసిన వారు అవుతారు.

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక భారతదేశం

సుప్రీం కోర్టు న్యాయమూర్తి

సభలో మాట్లాడుతున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంకు ప్రతీక అని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ పేర్కొన్నారు. శనివారం చిత్తూరు జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన న్యాయస్థాన భవనాల సముదాయాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్ విచ్చేశారు. ఆయనతో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌విఎన్.భట్టి, ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్, హైకోర్ట్ ఆఫ్ ఏపీ, చిత్తూరు అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ రావు రఘునందన్ రావు, జిల్లా జడ్జి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ తాను రెండోసారి చిత్తూరు జిల్లాకు రావడం సంతోషంగా ఉన్నదని, జిల్లాలో బార్ అసోసియేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొని భవన ప్రారంభోత్సవం చేయడం ఆనందించదగ్గ విషయం అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మన దేశ ప్రతీక అని, సర్వమత సమ్మేళనంతో స్వేచ్ఛాయుత ఆలోచనలు చేసేందుకు రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. జిల్లా నుండి ఎంతోమంది విశిష్టమైన వ్యక్తులు న్యాయవ్యవస్థలో వారిసేవలు అందిస్తున్నారని, ఈ సందర్భంగా సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ ఎస్.వి.ఎస్ భట్టి గురించి ప్రస్తావిస్తూ న్యాయవ్యవస్థలో పనిచేసే వారు వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. న్యాయవాదులు నిజాయితీ, ధైర్యం, అంకితభావంతో వృత్తిలో కష్టపడి రాణించాలని ఆకాంక్షించారు. కోర్టులో మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టామన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థ ప్రతిష్ట పెంచేలా పనిచేయాలని తెలిపారు. కోర్టులలో న్యాయవాదులు పనిచేసేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎంతో బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ ఈ భవనాల ప్రారంభోత్సవానికి రావడం చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. చిత్తూరులో నూతన న్యాయస్థాన భవన సముదాయం కార్యక్రమం ఏర్పాటు చేయడంలో బార్ అసోసియేషన్ వారి భాగస్వామ్యంకు అభినందించారు. జిల్లా జడ్జి ఈ.భీమారావు మాట్లాడుతూ నూతన న్యాయస్థాన భవన ప్రారంభోత్సవానికి విచ్చేసిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు చీఫ్ జస్టిస్‌కి ధన్యవాదాలు తెలుపుతూ ఈభవనంలో 15 కోర్టులను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ సీనియర్ డివిజన్ తిరుపతి డి.విజయసారధిరాజు, చిత్తూరు తిరుపతి, నగరి, మదనపల్లి పుంగనూరు కోర్టుల న్యాయమూర్తులు, ఏపీ బార్ కౌన్సిల్ ఛైర్మన్ నల్లారి ద్వారకనాథరెడ్డి, చిత్తూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీసిటీలో ఉగాది పురస్కారాల వేడుక

ప్రజాశక్తి- బిఎన్ కండ్రిగ: తెలుగు ఉగాదిని పురస్కరించుకుని యేటా శ్రీసిటీలో నిర్వహించే ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని శనివారం అత్యంత వేడుకగా నిర్వహించారు. శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక బిజినెస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన నలుగురు ప్రముఖులకు ఉగాది పురస్కారాలను అందచేశారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి చేతుల మీదుగా శ్రీవాణి ప్రతిష్టాత్మక ఉగాది సంగీత పురస్కారాన్ని టిటిడి అన్నమాచార్య ప్రాజెక్ట్ ప్రసిద్ధ గాయకులు కె.సరస్వతీ ప్రసాద్, సాహిత్య పురస్కారాన్ని కవి, సాహితీవేత్త బుచ్చినాయుడుకండ్రిగకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, ఆధ్యాత్మిక పురస్కారాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక వక్త, అన్నమయ్య, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబల ఆధ్యాత్మిక రచనల పరిశోధకులు గంధం బసవ శంకరరావు, పాత్రికేయ పురస్కారాన్ని తిరుపతికి చెందిన మాజీ హిందూ విలేకరి ఎ.దేవరాజన్ అందుకున్నారు. పురస్కార గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపిన రవీంద్ర సన్నారెడ్డి, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను సత్కరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పారిశ్రామికంగా ఎదుగుతున్న శ్రీసిటీ, మంచి నివాసయోగ్య ప్రాంతంగా రూపుదిద్దుకునే క్రమంలో కళలను ప్రోత్సహిస్తూ శ్రీవాణి ఆధ్యాత్మిక సాహిత్య వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడ ప్రతినెలా నిర్వహించే శ్రీవాణి కార్యక్రమాల్లో శ్రీసిటీ పరిధిలోని ఉద్యోగులు, గృహిణిలు, విద్యార్థులు, ప్రజలు చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఉగాది పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ పారిశ్రామికవాడలో శ్రీవాణి వేదిక ద్వారా ఆధ్యాత్మిక సాహిత్య కార్యక్రమాలను చేపట్టడం పట్ల శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డిని అభినందించారు. తమ ప్రతిభను గుర్తించి ఉపాధి పురస్కారాలకు ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి ఎస్వీ సంగీత నృత్యకళాశాల బృందంచే సాగిన సంగీత విభావరి సభికులను ఎంతగానో అలరించడంతో పాటు ప్రశంసలు అందుకుంది. సంగీత బృందంలో వడలి లక్ష్మి (ఫ్లూట్), సంకీర్తి కుమార్ (వయోలిన్), కృష్ణవంశీ (మృదంగం), దివిష్ చంద్ (ఘటం) పాల్గొన్నారు. శ్రీసిటీ పీఆర్వో పల్లేటి బాలాజీ కార్యక్రమ ప్రయోక్తగా వ్యవహరించారు. శ్రీసిటీ డీఎస్పీ పైడేశ్వర రావ్, సీఐ భాస్కర్, శ్రీసిటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు

ఫెసిలిటేషన్ సౌకర్యం: కలెక్టర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్ : ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగి తిరుపతి జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కొరకు రేపు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో సదరు దరఖాస్తులను పక్కాగా తయారీతో సమర్పించాలని సదరు పోస్టల్ బ్యాలెట్‌లను భద్రత నడుమ జిల్లాకు తీసుకురావాల్సి ఉంటుందని సంబంధిత అధికారులకు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ సూచించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కొరకు అందిన దరఖాస్తు పత్రాల పరిశీలనను తనిఖీ చేసి కలెక్టర్ మాట్లాడుతూ ఇతర జిల్లాలో ఓటుహక్కు కలిగి తిరుపతి జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారికి తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు సమర్పించిన పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులను జిల్లాల వారీగా, నియోజక వర్గాల వారీగా విభజించి రేపు సీఈఓ, వెలగపూడి కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందన్నారు. సదరు ఉద్యోగుల బ్యాలెట్‌ను భద్రత నడుమ తిరుపతి జిల్లాకు తీసుకురావాల్సి ఉంటుందని సంబంధిత అధికారులకు సూచించారు. ఇతర జిల్లాలో ఓటు కలిగి తిరుపతి జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును మే నెల 5, 6 తేదీలలో ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ స్కూల్, బాలాజీ కాలనీలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌ను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారిణి సుశీల దేవి,సిబ్బంది పాల్గొన్నారు

మద్యం అక్రమ నిల్వలు, అమ్మకాలపై కఠిన చర్యలు

మద్యం అక్రమ నిల్వలు, అమ్మకాలపై చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ, సెబ్ అధికారులతో మద్యం అక్రమ నిల్వలు, అమ్మకాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మద్యం అక్రమంగా రవాణా, నిల్వ, అమ్మకాలు జరగకుండా అధికారుల పర్యవేక్షణ ఉండాలని, ఎట్టి పరిస్థితిలోనూ ఉల్లంఘనలు ఉండరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్‌లో సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ, సెబ్ అధికారులతో మద్యం అక్రమ నిల్వలు, అమ్మకాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని డిస్టిల్లరీ, ఔట్లెట్‌లలో సిసి కెమెరాల పర్యవేక్షణ ఉండాలని, అక్కడ నుండి మద్యం రవాణా వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు ఉండాలని సూచించారు. జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అ ది . కా రి జానకిరాములు వివరిస్తూ జిల్లాలోని తిరుపతి, ఓజిలి డిపోల నుండి 24వాహనాల ద్వారా రవాణా చేస్తున్నామని వాటికి జిపిఎస్ ఏర్పాటు ఉన్నాయని, డిస్టిలరీలలో సిసిటివి ఏర్పాటు చేయడం జరిగిందనీ జిల్లా కేంద్రంలోనూ, సిఈఓ, డీఈఓల కార్యాలయంలో పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. జిల్లాలోని మురికివాడల్లో, రహదారికి దూరంగా ఉండి మద్యం అక్రమ నిల్వలు, రవాణాకు అవకాశాలుండే సెన్సిటివ్ ప్రాంతాలుగా 21 గుర్తించామని తెలిపారు. ప్రభుత్వ మద్యం ఔట్లెట్‌లలోని సేల్స్ ఉద్యోగులు, సూపర్వైజర్లు కలిపి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనల మేరకు 15మందిని తొలగించడం జరిగిందన్నారు. మద్యం అక్రమ నిల్వలు, అమ్మకాల ఉల్లంఘనలపై 91771 19097, 94926 30970 జిల్లా ఎక్సైజ్ కంట్రోల్ రూం నంబర్లకు ఫోన్‌ద్వారా ఫిర్యాదు చేయాలనీ సూచించారు. జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారి రాజేంద్ర వివరిస్తూ మార్చి 16 నుండి ఏప్రిల్ 26 తేదీ వరకు 349 కేసులు బుక్ చేయడం జరిగిందని 20 వాహనాలు సీజ్ చేయబడినాయని, సీజ్ చేసిన మద్యం విలువ రూ.29.86 లక్షలు అని తెలిపారు. ఏడు అంతర్ రాష్ట్ర బోర్డర్ పోలీస్ చెక్ పోస్టులు, ఒక అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ తడ పోలీస్ స్టేషన్ పరిధిలో బివి.పాలెం వద్ద ఏర్పాటు, అంతర్ రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు 2 సురుటుపల్లి, బీవీ పాలెంలో ఏర్పాటు చేశామని తెలిపారు. 6 అంతర్ జిల్లా చెక్ పోస్టులు వద్ద నిరంతర తనిఖీ చేస్తున్నారని తెలిపారు. సెబ్ అధికారులు ముందు జాగ్రత్త చర్యగా 190 మందిని బైండ్ ఓవర్ చేయడం జరిగిందని తెలిపారు. 2019 ఎన్నికలలో మద్యం 4.24 లక్షలు సీజ్ చేయడం జరిగిందనీ, ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఏప్రిల్ 26 వరకు 18 లక్షలుగా ఉందని తెలిపారు. ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు పలు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదనపు ఎస్పీ శ్రీనివాస్ పాల్గొన్నారు.